రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు : 7396014218 / 6302990763 సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 29 | బుధవారం 19 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 29 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 19 WEDNESDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00

## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం, సింఘానియా గ్రూప్ మధ్య ఒప్పందం




అమరావతి: విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం, సులోచనా దేవి సింఘానియా స్కూల్ ట్రస్ట్ మధ్య ఒప్పందం జరిగింది. తిరుపతి జిల్లాల్లోని 14 పాఠశాలల్లో మార్పులు తీసుకురావాలని నిర్ణయించారు. బోధనలో నాణ్యత, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ, విద్యా నైపుణ్యాల శిక్షణ అందించనున్నారు. ఐదేళ్లలో లక్ష మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని నిర్ణయించారు. అనంతరం అమరావతి, విశాఖ, కాకినాడకు కూడా సింఘానియా ట్రస్ట్ సేవలు విస్తరించనున్నారు. ఒప్పందం సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... ఏపీ విద్యారంగాన్ని దేశంలో నెంబర్ వన్ చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కేజీ టు పీజీ విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకువస్తున్నామని చెప్పారు. కాలేజి విద్య పూర్తవగానే ఉద్యోగం వచ్చేలా నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేలా శిక్షణ ఇస్తామని వెల్లడించారు.

## అది మహాకుంభ్ కాదు... మృత్యుకుంభ్

### మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు



న్యూఢిల్లీ :ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనం మహా కుంభమేళాపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అది మహా కుంభ్ కాదు... మృత్యు కుంభ్ అని అభివర్ణించారు. కుంభమేళా అంటే తనకు గౌరవం ఉందని, పవిత్ర గంగమ్మ తల్లి అంటే తనకు పూజ్యభావం ఉందని తెలిపారు. కానీ యూపీలో జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్లి ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేవలం వీఐపీల కోసమే ఏర్పాట్లు చేసిందని, సామాన్యులకు కనీస సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని మమతా విమర్శించారు. కుంభమేళాలో సంపన్నులు రూ.1 లక్ష ఖర్చు చేసి టెంట్లు సొంతం చేసుకుంటున్నారని, కానీ పేదవాళ్లు అంత ఖర్చు చేయగలరా? అని ప్రశ్నించారు. తొక్కిసలాట జరిగే అవకాశాలున్నాయని తెలిసినప్పుడు ఎలాంటి ఏర్పాట్లు చేశారు? అని యోగి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఓ ప్రణాళిక లేకుండా ఇంతటి భారీ కార్యక్రమం నిర్వహిస్తున్నారని మమతాబెనర్జీ ధ్వజమెత్తారు.

## తప్పుడు కేసు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్ట్ చేశారు.. వైసీపీ అధినేత జగన్



అమరావతి: వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. తప్పుడు కేసులు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్టు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు విజయవాడ సబ్ జైల్లో వల్లభనేని వంశీతో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వంశీని అరెస్టు చేసిన తీరు రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలకు నిదర్శనమని చెప్పారు. నాడు గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై దాడి జరగగా... అందులో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారని జగన్ గుర్తు చేశారు .అదే సత్యవర్ధన్ న్యాయమూర్తి వద్ద వాంగ్మూలం ఇస్తూ.. వంశీ ఎలాంటి తప్పు చేయలేదని చెప్పారన్నారు. అయినప్పటికీ వంశీపై ప్రభుత్వం తప్పుడు కేసు పెట్టిందని ఆరోపించారు. టీడీపీ నేత పట్టాభితో నాటి గన్నవరం ఎమ్మెల్యే వంశీని అత్యంత దారుణంగా తిట్టించారని జగన్ ఆరోపించారు. అసభ్య పదజాలంతో తిడుతూ పట్టాభి రెచ్చగొట్టారని చెప్పారు. గన్నవరం వెళ్లి సవాళ్లు విసిరారని గుర్తుచేశారు. ఈ క్రమంలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ జరిగిందని, టీడీపీ ఆఫీసుపై దాడికి కారణం పట్టాభి రెచ్చగొట్టడమేనని వివరించారు. పోలీసులు లాఠీచార్జి చేసి అందరినీ చెదరగొట్టారని వివరించారు. ఆ సమయంలో వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పటికీ పోలీసులు పక్షపాతం చూపించలేదని, రెండు వర్గాలపై కేసులు నమోదు చేశారని జగన్ తెలిపారు.అప్పట్లో చేసిన ఫిర్యాదులో వల్లభనేని వంశీ పేరులేదని గుర్తుచేశారు. ఎందుకంటే దాడి జరిగిన సమయంలో వంశీ అక్కడలేరని వివరించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక వల్లభనేని వంశీని టార్గెట్ చేశారని జగన్ ఆరోపించారు. ఎలాగైనా వంశీని ఇరికించాలనే కుట్రతో టీడీపీ ఆఫీసుపై దాడి కేసును రీఓపెన్ చేసి, వంశీని 71వ నిందితుడిగా చేర్చారని తెలిపారు. వంశీ ఎట్టిపరిస్థితిలోనూ బెయిల్ పై బయటకు రాకుండా చూడాలనే ఉద్దేశంతోనే... గన్నవరం ఆఫీసును తగలబెట్టే ప్రయత్నం చేశారని వంశీపై కేసు పెట్టారని జగన్ విమర్శించారు. నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలనే ఉద్దేశంతో తప్పుడు కేసు పెట్టారని జగన్ మండిపడ్డారు.

## సత్యవర్ధన్ కిడ్నాప్ దృశ్యాల ఫుటేజి విడుదల చేసిన మంత్రి కొల్లు రవీంద్ర...



అమరావతి: దళిత యువకుడు సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసిన కేసులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ కావడం తెలిసిందే. ఈ అం శంలో టీడీపీ, వైసీపీ నేతల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరుగు తోంది. వంశీని అన్యాయంగా అరెస్ట్ చేశారంటూ ఇవాళ వైసీపీ అధినేత జగన్ ధ్వజమెత్తారు. ఈ క్రమంలో, సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసిన హైదరాబాద్ తీసుకెళ్లిన దృశ్యాల సీసీటీవీ ఫుటేజిని మంత్రి కొల్లు రవీంద్ర విడుదల చేశారు. ఈ నెల 11న హైదరాదులోనిమైహెూమ్భుజా అపార్ట్ మెంట్ లో నమోదైన సీసీ కెమెరా దృశ్యాలను ఆయన విడుదల చేశారు. వల్లభనేని వంశీ నివసిస్తున్నది మై హెూమ్ భుజా అపార్ట్ మెంట్ లోనే కావడం గమనార్హం. ఫుటేజి విడుదల చేసిన సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర స్పందించారు. పులివెందుల ఫ్యాక్షనిజంను రాష్ట్రమంతా చేస్తామంటే ఊరుకునేది లేదని... ప్రశాంతమైన కృష్ణా జిల్లాలో అల్లర్లకు ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సత్యవర్ధన్ ను ఎలా అపహరించారో సీసీ కెమెరా దృశ్యాలే సాక్ష్యమని అన్నారు.

## సీఎం చంద్రబాబు కృషి వల్లే అది సాధ్యమైంది

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



అమరావతి: గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు కృషితోనే కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి కేటాయింపులు పెరిగాయని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులతో జల్‌జీవన్ మిషన్ లో రూ. 15వేల కోట్ల నష్టం వచ్చిందన్నారు. కానీ, చంద్రబాబు విజ్ఞప్తి మేరకు ఆ స్కీమ్ ను కేంద్రం మరో ఏడాది పొడిగించిందని చెప్పారు. గత సర్కార్ చేసిన తప్పులు ఇప్పుడు నిధుల సమీకరణకు అడ్డంకిగా మారాయని అన్నారు. అయితే, చంద్రబాబు కృషితో ఎన్నడూ లేని విధంగా గత ఏడు నెలల్లో ఏపీకి కేంద్రం సహకారం అందించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం నడుస్తోందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకంపై రాహుల్ గాంధీ విమర్శలు



న్యూఢిల్లీ భారత ఎన్నికల సంఘం నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్ నియమితులయ్యారు. ఈ ఎంపికపై లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎన్నికపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా నియామకం సరికాదని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అర్ధరాత్రి సమయంలో నిర్ణయం తీసుకోవడం సరికాదని ఆయన అన్నారు.ఎన్నికల కమిషనర్ ఎంపికకు సంబంధించి కమిటీ సమావేశంలో అభ్యంతరాల నివేదికను మోదీ, అమిత్ షాలకు అందించామని రాసుకొచ్చారు. కార్యనిర్వాహక వ్యవస్థ జోక్యం లేని స్వతంత్ర ఎన్నికల కమిషన్‌లో అత్యంత ప్రాథమిక అంశం ఎన్నికల సంఘం కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎంపిక ప్రక్రియ అని తెలిపారు సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ అర్ధరాత్రి సమయంలో నూతన సీఈసీని ఎంపిక చేశారని విమర్శించారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకంపై సుప్రీంకోర్టులో 48 గంటల్లో విచారణ జరగనుందని, ఈ క్రమంలో ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని పేర్కొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణకై ఏర్పాటుచేయనున్న జిల్లాస్థాయిలో కమిటీ



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 18: బాలల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. బాలల సంక్షేమం, హక్కుల పరిరక్షణపై అనుబంధ శాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం ఆయన నిర్వహించారు. బాలల హక్కుల పరిరక్షణకు జిల్లాస్థాయిలో కమిటీ నియమించనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. బాలలు, మహిళల సంక్షేమం, ఆరోగ్యం, సంరక్షణ అంశాలపై జిల్లా సంయుక్త కలెక్టర్ నాయకత్వంలో కమిటీ పని చేస్తుందన్నారు. మహిళలు పని చేసే ప్రదేశాలలో స్నేహపూర్వక వాతావరణం కల్పించడం, సామాజిక భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, గ్రానైట్ పరిశ్రమలు, టెక్స్ టైల్స్, ఆక్వా పరిశ్రమలలో 18 సంవత్సరాలలోపు బాలలు పనిచేయరాదన్నారు. నియమించనున్న కమిటీ జిల్లాలోని అన్ని పరిశ్రమలలో తనిఖీలు చేయాలన్నారు. 14 సంవత్సరాలలోపు బాలలు బడిలోనే ఉండాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో బాలికలు పనిలో ఉండరాదన్నారు. పరిశ్రమలు అభివృద్ధికి ఎంతో అవసరమని, తద్వారా నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. పరిశ్రమలతో ఉత్పాదకత మెరుగు పడుతుందన్నారు. తనిఖీల సమయంలో ఈ విషయాన్ని గుర్తించి నిబంధనలు, మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. బాలల సంరక్షణ కొరకు పనిచేస్తున్న సార్డ్, బచ్పన్ బచావో వంటి స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని ఆయన సూచించారు. పరిశ్రమలలో కార్మికుల ప్రాణాలు సంరక్షణ చాలా ముఖ్యమన్నారు. బాలల ఆరోగ్యం, హక్కుల పరిరక్షణ కొరకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. కొన్ని పరిశ్రమలలో అధికంగా శీతలీకరణ కేంద్రాలు ఉన్నాయని, ఆ ప్రాంతంలో పనిచేసే వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. బాపట్ల జిల్లాలో ఆక్వా అనుబంధ పరిశ్రమలు, జీడి మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు, గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన యువత అధికంగా ఉన్నట్లు ప్రాథమిక సమాచారం ఉందన్నారు. ఈ నేపథ్యంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో పరిశ్రమలలో పరిశీలన, అక్కడ పని చేసే వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రమాదాల సమయంలో ప్రాణాలు కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. అలాంటి వారి వివరాలను అభా లో నమోదు చేయాలన్నారు. వారి ఆరోగ్య బీమా, జీవిత బీమా, నిబంధనలు వర్తిస్తున్నాయా లేదా పరిశీలించాలన్నారు. వారి వృత్తిలో నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణలు ఇవ్వడం ఎంతో అవసరమన్నారు. అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితం లభిస్తుందని వివరించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం శ్రీనివాసరావు, కార్మిక శాఖ అధికారి వెంకట శివ ప్రసాద్, మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, కాలుష్య నియంత్రణ మండలి అధికారి, సార్డ్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ సుజని, బచ్పన్ బచావో మేనేజర్ తిరుపతిరావు, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# నిరుపేదల జీవనోపాధి కొరకు పీఎంఈజిపి రుణాలు విస్తృతంగా మంజూరు చేయాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 18: నిరుపేదల జీవనోపాధి కొరకు పీఎంఈజిపి రుణాలు విస్తృతంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి ఎం ఈ జి పి, పాడి గేదెలు, జీవనోపాధి రుణాల మంజూరుపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ చాంబర్లో ఆయన సమావేశం నిర్వహించారు. నిరుపేద కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తెచ్చేందుకు జీవనోపాధి చూపాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి, జీవనోపాధులు పెరుగుతాయన్నారు. ఇందుకొరకు పరిశ్రమలను ప్రోత్సహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే రాయితీ నగదు లబ్ధిదారులకు చేరేలా చూడాలన్నారు. పాడి గేదెల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాల ఉత్పత్తి, పశు సంపద వృద్ధికి మీ తోడ్పాటునందించాలన్నారు. గతేడాది రుణ లక్ష్యాలను చేరుకోలేకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలు ఉల్లంఘించరాదని ఆదేశించారు. రుణ సదుపాయం కల్పించడంలో బ్యాంకర్లు సహకరించాల న్నారు. పీఎంఈజిపి కింద ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ కింద 36 యూనిట్ల స్థాపించాలని లక్ష్యం కాగా, కేవలం 16 మాత్రమే మంజూరు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డ్ కింద 199 యూనిట్లు స్థాపించాల్సి ఉండగా, కేవలం 72 యూనిట్లు మంజూరుపై ఆరా తీశారు. పురోగతి తక్కువగా ఉండడం ఏమిటని ప్రశ్నించారు. పరిశ్రమల శాఖ ద్వారా రూ.6.64 కోట్ల నిధులతో 207 యూనిట్లు స్థాపించాలని లక్ష్యం కాగా, కేవలం 91 యూనిట్లు మంజూరు చేయడం ఏమిటన్నారు. లక్ష్యాలను చేరుకోలేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. 442 యూనిట్లు రూ.14.97 కోట్లతో ఏర్పాటు చేయాలని లక్ష్యాలలో కనీసం 50% పురోగతి సాధించలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రూ.6.31 కోట్లతో 179 యూనిట్లను స్థాపించడం ఏమిటని ప్రశ్నించారు. పొదుపు సంఘాలలోని మహిళల జీవనోపాధి పెంచడానికి వెలుగు సిబ్బంది నిరంతరం కృషి చేయాలని కలెక్టర్ చెప్పారు. వెలుగు సిబ్బంది సక్రమంగా పనిచేయక పోవడంతోనే లక్ష్యాలు చేరుకోవడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఎంపిక ప్రక్రియ, యూనిట్ల స్థాపనలో సిబ్బంది ప్రోత్సాహకం లేకపోవడంతోనే ఔత్సాహికులు ముందుకు రావడం లేదన్నారు. పొదుపు మహిళలకు సాధారణంగా పంపిణీ చేసే బ్యాంకు రుణాల సైతం లక్ష్యాలు చేరుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరు సరిగా లేకపోవడంతోనే యూనిట్ల స్థాపనలో జాప్యం జరుగుతుందన్నారు. బ్యాంకులపై సాకులు చెప్పి పనిచేయడం లేదా అంటూ నిలదీశారు. పాల ఉత్పత్తి, పశు సంపద వృద్ధికి పాడి గేదెలు ఎంతగానో ఉపయుక్తమని జిల్లా కలెక్టర్ చెప్పారు. అలాంటి వాటికి రుణాల మంజూరులో జాప్యం జరగడానికి వీలులేదన్నారు. 23 వేల సంఘాలకు రూ.152 కోట్ల శ్రీ నిధి రుణాలను మంజూరు చేయాలని లక్ష్యం పూర్తి కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కేవలం 19,649 సంఘాలకు రూ.136 కోట్లు మాత్రమే రుణంగా ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. పర్యవేక్షణ కొరవడంతోనే బాపట్ల జిల్లాలో మొండి బకాయిలు రూ.4.21 కోట్లు నిలిచాయన్నారు. ఒక వెయ్యి యూనిట్ల పాడి గేదెలు పంపిణీ చేయాలని లక్ష్యం కాగా, కేవలం 252 యూనిట్లు మాత్రమే మహిళలకు మంజూరు చేయడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వెలుగు అధికారులు నిర్లిప్తంగా ఉండడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. పది రోజులలో పురోగతి కనిపించకపోతే సంబంధిత అధికారులను బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఏ.పి.డి పద్మ, చేనేత జౌళి శాఖ ఏడి నాగమల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటిని అత్యధిక మెజారిటీతో గెలిపించడమే మన లక్ష్యం: వేగేశన



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 18: ఉమ్మడి గుంటూరు - కృష్ణ జిల్లాల MLC ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో నియోజకవర్గం లో విస్తృత



స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణం లోని ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఉపాధ్యాయుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దల సభకు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను పంపవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని, నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్సీ గా ఆలపాటి రాజేంద్రప్రసాద్ సేవలు మనకేంతగానో దోహదపడతాయని, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరరావు, బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ, సజ్జా హేమలత, బాపట్ల పట్టణ బిజెపి అధ్యక్షులు బాల నారాయణ, ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ ఉపాధ్యాయులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

# గులియన్ బ్యారి సిండ్రోమ్ వ్యాధికి జిల్లా వాసులు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 18: గులియన్ బ్యారి సింద్రోమ్ వ్యాధి నివారణ చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులకు తెలిపారు. గులియన్ బ్యారి సిండ్రోమ్ వ్యాధి వ్యాప్తిపై మంగవారం అధికారులతో స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రాణాంతకమైన గులియన్ బ్యారి సిండ్రోమ్ వ్యాధికి జిల్లా వాసులు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలుషితమైన తాగునీరు, కలుషితమైన ఆహార పదార్థాలు తీసుకోవడంతోనే వ్యాధి వస్తుందని చెప్పారు. వ్యాధి లక్షణాలు గుర్తించడంపై అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి సోకినట్లైతే మూడు రోజులపాటు తగ్గకుండా జ్వరం వస్తుందని, తీవ్రమైన నీరసం, డయేరియా, పక్షవాతం, నరాలు సచ్చుపడటం,కాళ్ల వేళ్ల దగ్గర నుంచి స్పర్శ క్రమేపి కోల్పోవడం వంటివి సంభవిస్తాయన్నారు. లక్షణాలు కనపడిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. బ్యాక్టీరియా సోకిన వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ప్రత్యేక వైద్యం అందిస్తుందని కలెక్టర్ చెప్పారు. గుంటూరు జి జి హెచ్ లో ప్రత్యేక కేంద్రం, ప్రకాశం జిల్లా ఒంగోలు రిమ్స్ లో ప్రత్యేక కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య కార్డు పై మంగళగిరిలోని నిమ్స్, ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సరఫరా చేసే తాగునీటిని మరింతగా శుభ్రపరచాలని అధికారులను ఆయన ఆదేశించారు. కలుషితమైన తాగునీరు, ఆహార పదార్థాలు తీసుకోరాదని సూచించారు. బాగా కాచి, వడకట్టి, చల్లార్చిన నీటినే తాగాలని గ్రామాల్లో బీటా టామ్ టామ్, మైక్ లు, మీడియా ద్వారా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చెరువులలో తాగునీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. చెరువుల దగ్గర నుండి త్రాగు నీటిని ప్యూరిఫైయర్ చేసే ప్రదేశం వరకు నీటిని తరలించే కాలువలలో మృత కలేబరాలు, మురుగునీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాటర్ ట్యాంకులను పూర్తిగా ఎండబెట్టి వాటిని క్లోరినేషన్ చేసిన తర్వాత నీటిని నింపాలని అధికారులకు ఆయన సూచించారు. చెరువుల దగ్గర పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఎస్ ఈ రూరల్ వాటర్ సప్లై అనంతరాజు, బాపట్ల, చీరాల,అద్దంకి, రేపల్లె



మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశానికి.... అధికారులు డుమ్మా




రాయల్ జర్నలిజం (కాకుమాను) స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గైర్హాజరైన వారికి నోటీసులు ఇవ్వనున్నట్లు ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరించారు. ఎంపీడీవో యుగ కీర్తి మాట్లాడుతూ వేసవి సమీపించటంతో అన్ని గ్రామాల్లో త్రాగునీటి చెరువులను నీటితో నింపుకోవాలని అందుకు గ్రామ కార్యదర్శి చొరవ తీసుకొని నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో మొదటి తప్పిదముగా పరిగణించి వారిని మందలించారు. మరోసారి ఈ విధంగా అధికారులు తప్పనిసరిగా ముందుగా అనుమతి తీసుకోవాలని లేదంటే వారికి నోటీసులు ఇవ్వనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ బి వెంకట స్వామి, జడ్పిటిసి చైర్మన్ ముజావర్ షేక్ గుల్జార్ వేగం, మండల శాఖల అధికారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# జాగురూకతతో ఓటు వేయాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 18: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లు అత్యంత జాగురూకత తో ఓటు చేయవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జి. వెంకట మురళి చెప్పారు. ఓటర్లు ప్రథమ ప్రాధాన్యతా ఓటును నమోదు చేయనట్లయితే వారి ఓటు చెల్లుబాటు కాదు. మంగళవారం ఓటింగ్ విధానం పై ఎన్నికలనిఘావేదిక వారు ప్రచురించిన కరపత్రాలను ఆయన కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఓటును అంకెలలో కాకుండా, అక్షరాలలో నమోదు చేసినా కూడా ఆ ఓటు చెల్లుబాటు కాదని ఆయన వివరించారు. పోలింగ్ అధికారులు అందజేసే వైలెట్ కలర్ స్కెచ్ పెన్నును మాత్రమే అంకెలు వేయడానికి ఉపయోగించాలి. ఒకే అభ్యర్థికి ఎదురుగా 1 మరియు 2 లను కూడా నమోదు చేసేటట్లయితే అటువంటి ఓటు కూడా చెల్లుబాటు కాకుండా పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్ వో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి గంగాధర్ గౌడ్,ఎన్నికల నిఘా వేదిక జిల్లా కన్వీనర్ డాక్టర్ పి సి సాయిబాబు పాల్గొన్నారు..

# మనవత్వం చాటుకున్న బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 18: స్థానిక పట్టణములోగల మున్సిపల్ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న వై.వెంకట వసంత కు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి 10వేలు ఆర్థిక సహాయం అందించారు. వివరాలోకి వెళితే స్థానిక మున్సిపల్ హై స్కూల్ లో పడవ తరగతి చదువుతున్న రైల్ పేట కు చెందిన వేమినేని వెంకట వసంత కు చెందిన పూరి ఇల్లు గత సంవత్సరం డిసెంబర్ నెల 7వ తేదీన ప్రమాదవశాత్తు తన ఇల్లు కాలిపోయి రోజు రోజుకి తీవ్ర ఇబ్బందులు ఇబ్బందులు ఎదుర్కొంటుంది, మంగళవారం మున్సిపల్ హై స్కూల్ లో చిన్న పిల్లలకు కళ్ళ అద్దాలు పంపిణీ కార్యక్రమమునకు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరైన సమయంలో ఆ విద్యార్థిని కాళ్లజోడు తీసుకోవటానికి కలెక్టర్ వద్దకు వచ్చిన సమయం లో వెంకట వసంతను జిల్లా కలెక్టర్ అమ్మా ఈరోజు స్కూలుకు యూనిఫామ్ వేసుకుని రాలేదు ఎందుకని అడిగారు వెంటనే విద్యార్థి బాపట్లలో అగ్నిప్రమాదంలో తమ ఇల్లు కాలిపోయిందని వేసుకోవడానికి యూనిఫామ్ లేదని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మనసు చలించిపోయి విద్యార్థిని వెంకట వసంతకు వారి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వెంకట వసంతను జిల్లా కలెక్టర్ అమ్మా ఈ రోజు స్కూలుకు యూనిఫామ్ వేసుకుని రాలేదు ఎందుకని అడిగారు వెంటనే విద్యార్థిని అగ్నిప్రమాదంలో తమ ఇల్లు కాలిపోయిందని వేసుకోవడానికి యూనిఫామ్ లేదని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మనసు చలించిపోయి విద్యార్థిని వెంకట వసంతకు వారి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.. జిల్లా కలెక్టర్ మనసు చలించిపోయి విద్యార్థిని వెంకట వసంతకు వారి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన జిల్లా కలెక్టర్ కు వెంకట వసంత కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ , బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్, రెడ్డి, తహసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో హంద్రీనీవా కాలువ పనులు ప్రారంభం



రాయల్ జర్నలిజం (కుప్పం) ఫిబ్రవరి 18: చిత్తూరు జిల్లా రామకుప్పం మండలంలో హంద్రీనీవా కాలువ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో హంద్రీనీవా కాలువ పనులకు శ్రీకారం చుట్టింది. కుప్పం నియోజకవర్గంలో ఉన్న మండలాల్లో 110 చెరువులకు నీరు వెళ్లే విధంగా 6300 ఎకరాల ఆయకట్టు, 123 కిలోమీటర్ల మేర కాలువ ఏర్పాటుకు అప్పటి టిడిపి ప్రభుత్వం రూ . 575 కోట్లు నిధులు మంజూరు చేసింది. మరల టిడిపి ప్రభుత్వం అధికారంలో రావడంతో మళ్లీ హంద్రీనీవా కాలువ పనులు పునః ప్రారంభించాయి.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# ఆప్కాస్ ను రద్దుపరిస్తే కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

కాకినాడ (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 18: ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన ఆందోళన పిలుపులో భాగంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కాకినాడలో నగరపాలక సంస్థ మున్సిపల్ అదనపు కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు.ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ అదనపు కమిషనర్ కు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక సమస్యలు పరిష్కరించాలని, ఫిబ్రవరి 17న కమిషనర్ లకు వినతిపత్రం అందచేయాలని, ఫిబ్రవరి 19వ తేదీన స్థానిక ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేస్తామని, కాకినాడలో ఉన్న మస్తర్ల కార్యాలయం వద్ద నిరసన ఆందోళన నిర్వహిస్తామని,ఫిబ్రవరి 24న కాకినాడ నగర పాలక సంస్థ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన ఆందోళన చేపడుతామని ఆయన తెలియజేశారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుపరిస్తే కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ పర్మినెంట్ చేయాలని,వీటిని ప్రైవేటు వ్యక్తులకు అంటే బడా కంపెనీలకు, ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పచెప్పుదామని మంత్రి వర్గ సభ్యుల అభిప్రాయాలు పత్రికల్లో ప్రకటించడంపై ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆందోళన చేయాలని పిలుపునిచ్చిందని, ఆ పిలుపులో భాగంగానే ఫిబ్రవరి 24 నుంచి మార్చి 16 వరకు జరగనున్న అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంది జరగనున్న సందర్భంగా ప్రభుత్వం దృష్టికి మా సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటానికి కార్మికుల సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 17 నుండి మార్చి 3 వరకు దశలు వారి ఆందోళన నిర్వహిస్తామని,మార్చి 6న చలో విజయవాడకు కార్మికులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ పారిశుద్ధ్య, ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంపుదల చేయాలని, ప్రైవేట్ కంపెనీ ఏజెన్సీలకు అప్పచెప్పద్దని, కాంట్రాక్టర్స్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,15 సంవత్సరాల స్కూల్ స్వీపర్ల వేతనాల పెంచలేదని,సత్వరమే వీరి వేతనాలు పెంచాలని,ఏడాది కాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన,రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలని,రెగ్యులర్



..ఉద్యోగ కార్మికుల వలె అవుట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలుకు పెంచాలని,తదితర డిమాండ్ల సాధనకే ఫిబ్రవరి 24న కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా జరుగుతుంది అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బొబ్బిలి ఈశ్వరరావు,బంగారు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీ ఓటు – మీ భవిష్యత్!

## కూటమి అభ్యర్థిని విజయవంతం చేద్దాం! నులుకుర్తి వెంకటేశ్వరరావు

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయానికి పట్టభద్రుల మద్దతు అవసరం : చప్పిడి వెంకటేశ్వరరావు

కాకినాడ రూరల్ (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 18: నియోజకవర్గంలోని ఇంద్రపాలెం, గంగనాపల్లి, కొవ్వాడ గ్రామాల్లో మంగళవారం జిల్లా పరిషత్ హై స్కూల్, యూపీ స్కూల్స్, పంచాయతీ, సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు మొదలగు ప్రభుత్వ కార్యాలయాల లోఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ, టీడీపీ ఎన్నికల సమన్వయకర్త నులుకుర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మన సమాజ అభివృద్ధికి, విద్యా వృద్ధికి, ఉపాధ్యాయుల హక్కులకు, ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేసే శక్తి కూటమి అభ్యర్థి అని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా న్యాయమైన విధానాలను అమలు చేసేందుకు, ప్రజా ప్రయోజనాలను కాపాడేందుకు కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను భారీ మెజారిటీతో గెలిపించడం పట్టభద్రుల బాధ్యత అన్నారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో, బ్యాలెట్ పేపర్లో ఒకటో నెంబర్ వద్ద మొదటి ప్రాధాన్య ఓటు వేసి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని వారు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాసమేను గంగయ్య, మాసమేను శ్రీరాములు, దమ్మనూక రాజు, గీసాల వెంకటేశ్వరరావు, మల్లంపల్లి నారాయణ, స్వర్ణ రామారావు, గోరింట వరప్రసాద్, బచ్చుల నేహెమియా, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి చోటా ప్రచారం.. కూటమి అభ్యర్థి గెలుపే లక్ష్యం

## జోరుగా.. మ.హుషారుగా...మంత్రి సుభాష్ ప్రచారం



రామచంద్రపురం, (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 18: ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గడువు దగ్గర పడుతుండడంతో ప్రచార జోరు మరింత ఊపందుకుంది. అలుపెరగని ఆత్మవిశ్వాసంతో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వేకువజాము నుంచే ఎన్నికల ప్రచారానికి తెర తీశారు. రామచంద్రపురంలోని కృత్తి వెంటి పేర్రాజు పంతులు క్రీడా మైదానంలో పట్టభద్రులైన క్రీడాకారులను,వాకర్స్ ను నేరుగా కలిసి ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరంకు మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిం చారు. అనంతరం మంత్రి సుభాష్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ,జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లతో కలిసి రామచంద్రపురం కోర్టుల ప్రాంగణంలో ఉన్న బార్ అసోసియేషన్ సమావేశపు హాలులో అసోసి యేషన్ అధ్యక్ష, కార్యదర్శులు,ఇతర న్యాయవాదులతో సమావేశమై కూటమి అభ్యర్థి రాజశేఖరంకు ఓటు వేయాలని కోరారు. ఈనెల 27న ప్రతిష్టాత్మకంగా జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖరంను బలపరుస్తూ పట్టభద్రులంతా ఓటు వెయ్యాలని అభ్యర్థించారు.రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు ఇస్తామని బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు మద్దతు తెలిపారు.అనంతరం స్థానిక భాష్యం విద్యా సంస్థల్లో పనిచేస్తున్న యాజమాన్యాన్నిసిబ్బందిని కలిసి కరపత్రాలు పంచుతూ.. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ వివరాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. విద్యారంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయిం చడంతోపాటు, నిరుద్యోగాన్ని నిర్మూలించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు చేస్తున్న కృషిని ఓటర్లకు వివరించారు. విద్యా రంగ సమస్యలపై, పట్టభద్రుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను అత్యధిక మెజార్టీతో గెలిపించి కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని మంత్రి సుభాష్ కోరారు. అలాగే రామచంద్రాపురంలో పలు వార్డుల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను, మైనారిటీ నాయకులను కలిసి కూటమి అభ్యర్థికి ప్రతి ఒక్కరు ఓటు వెయ్యాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవా సంస్థలకు సాగర తీర ప్రాంతం పరిశుభ్రత

కాకినాడ (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 18: కాకినాడ జిల్లా కలెక్టరు షాన్ మోహన్ సగిలి ఆదేశాలు మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా నెల రోజుల పాటు సాగర్ తీరాన్ని శుభ్రపరిచే కార్యక్రమాన్ని కాకినాడలో గల వివిధ స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా హోప్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ, రెయిన్ బో క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ వనుం శ్రీనివాస్, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన, గో గ్రీన్.. సేవ్ ఎర్త్ అనే నినాదంతో.. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం నిర్వహించి, ఉదయం మూడు గంటల సేపు తమ వంతు బాధ్యతగా సాగర్ తీరాన ఉన్న చెత్తను తొలగించడం జరిగిందని అధ్యక్షులు లక్ష్మీ నాగేంద్ర పేర్కొన్నారు. రెయిన్ బో క్లబ్ అధ్యక్షురాలు బాలా త్రిపురసుందరి మాట్లాడుతూ.. సాగర తీరాన్ని వీక్షించేందుకు అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుండడంతో చెత్త ఎక్కువగా ఉండడం వల్ల తమ వంతు బాధ్యతగా, సాగర తీరాన్ని శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు.సాగర తీరానికి వెళ్ళే ప్రతి ఒక్కరూ బాధ్యతా రహితంగా వ్యవహరించి ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు,వాటర్ బాటిల్స్,గాజు సీసాలు పార వేయకుండా,డస్టు బిన్ లలో మాత్రమే వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.చప్పిడి వెంకటేశ్వరరావు, వనుం శ్రీనివాస్,లక్ష్మి నాగేంద్ర,బాలా త్రిపురసుందరి,సబిత రెడ్డి,సత్య కుమారి, స్వాతి, దీపిక,మణి, ప్రమీల,మాధురి,నవ్య, చిన్మర్షిత, నాగేంద్ర కల్యాణ్,అన్వేష్,దుర్గా ప్రసాద్,రత్నం రాజు, స్వరూప్,కౌషిక్,చక్రి, జాన్ సుందరం,రెయిన్ బో చిల్డ్రన్ హోమ్ చిన్నారులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# కాకినాడ ఐడిఏ ఆధ్వర్యంలో"ప్రపంచ ఆస్పెర్గర్ సిండ్రోమ్" పైన అవగాహన సదస్సు



కాకినాడ రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 18: స్థానిక రమణయ్యపేట వద్ద ఉన్న సత్వా దంత వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల చే తల్లిదండ్రులకు ప్రపంచ ఆస్పెర్గర్ సిండ్రోమ్ మరియు ఆటిసమ్ పైన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" ఆస్పెర్గర్ సిండ్రోమ్‌ను ఇప్పుడు ఒక ఆటిస్టిక్ రుగ్మతగా సూచించారని ,ఈ సిండ్రోమ్ ఉన్నవారు ముఖ కవళికలు, శరీర భంగిమలు మరియు సంజ్ఞలు వంటి బహుళ అశాబ్దిక ప్రవర్తనల గుర్తించడం లో బలహీనంగా ఉంటారని ఆనందం లేదా విజయాలను ఇతరులతో పంచుకోవడానికి కోరిక లేకపోవడం ఉదాహరణకు, ఆసక్తి ఉన్న వస్తువులను తీసుకురావడం లేదా ఎత్తి చూపకపోవడం..సామాజిక లేదా భావోద్వేగ అన్యోన్యత లేకపోవడంఅసాధారణ కంటి పరిచయందూరంగా ఉండటంపేరు పెట్టి పిలిచినప్పుడు తిరగలేకపోవడంసూచించడానికి లేదా చూపించడానికి సంజ్ఞలను ఉపయోగించడంలో వైఫల్యంఇంటరాక్టివ్ ప్లే లేకపోవడంతోటివారి పట్ల ఆసక్తి లేకపోవడం ఆస్పెర్గర్ సిండ్రోమ్ యొక్క లక్షణాలు అని తెలిపారు.ఈ సిండ్రోమ్ ఉన్న వ్యక్తులకు వైద్య చికిత్సలో ఎక్కువ భాగం మానసిక వైద్య నిపుణుల చే కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ (సి బి టి) చేయించవచ్చని ఇది మెదడు యొక్క నైపుణ్యాలను పెంచుతూ ఆందోళనను తగ్గిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాకినాడ సిడిహెచ్ కన్వీనర్ డా శ్రీవల్లి ,డా పద్మావతి ,డా నాగేంద్ర తల్లిదండ్రులు పాల్గొన్నారు




# కాకినాడ కేంద్రంలో (జాతీయరాష్ట్ర జిల్లా స్థానిక) రోడ్ల నిర్మాణం చేపట్టాలి

## ప్రభుత్వ బకాయిలురూ.405కోట్లు విడుదల చేయాలి: పౌరసంక్షేమసంఘం డిమాండ్

కాకినాడ (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 18:గుంతలులేని రోడ్లునిర్మిస్తున్నా మని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ జిల్లా కేంద్రంలో ఆ హామీ ని అమలుచేయడంలో విఫలం అయ్యిందని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. పిఠాపురం రహదారి ఎన్ టి ఆర్ బ్రిడ్జి మార్గం అన్నమ్మ ఘాటీ రోడ్డు సాంబమూర్తి నగర్ ఫ్లై ఓవర్ టుటౌన్ బ్రిడ్జి మున్నగు ప్రాంతాల్లో తారు రోడ్లు కోసుకు పోయి వాహనాల చక్రాలు అదుపు తప్పుతున్న కారణంగా ప్రమాదాలకు గురవుతున్న దుస్థితి వుందన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారంమద్యం దుకాణాలు జాతీయరహదారు ల్లో లేకుండా చేయాలన్న ఆదేశాలు అమలు చేయకుండా కేంద్ర రహ దారులను రాష్ట్ర రహదారులుగా రాష్ట్రరహదా రులను జిల్లా రహదారులుగా జిల్లా రహదారులను స్థానిక రహ దారులుగా మద్యం దుకాణాల ఏర్పాటు కోసం మార్చడం వలన రోడ్ల నిర్వహణ దుస్థితి దారుణంగా తయార య్యిందన్నారు. కాకినాడ కార్పోరేషన్ కు ఇవ్వాల్సిన ప్రభుత్వ కార్యాలయాల ఆస్తిపన్ను బకాయిలు(రూ.67కోట్లు) ఇతర ప్రభుత్వ శాఖల పనులకు తరలించి వాడుకున్న స్థానిక నిధులు (రూ.156కోట్లు) స్మార్ట్ సిటీ పెండింగ్ నిధులు (రూ.182కోట్లు) విడుదల చేసి జిల్లా కేంద్రంలో సంపూర్ణ రోడ్ల నిర్మాణం చేపట్టాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు డిమాండ్ చేశారు.

# "స్వర్ణాంధ్ర" సాధనకు కృషిచేయాలి:సత్యమూర్తి



కాకినాడ (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 18:ప్రభుత్వం విడుదల చేసిన నూతన జి.ఒ.ల ప్రకారం లేఔట్ మరియు భవన నిర్మాణ ప్లాన్లను తయారు చేసి స్వర్ణంధ్ర ప్రదేశ్ సాధనకు ఇంజనీయర్లు, ఆర్కిటెక్చర్స్, ఎల్.పి.టి.లు, కృషి చేయాలని అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, ప్లానింగ్ ఆఫీసర్ ఏ. సత్యమూర్తి కోరారు. కాకినాడ చాప్టర్ ఆధ్వర్యంలో ల్యాండ్ రెగ్యులైరైజేషన్ స్కీమ్, లేఅవుట్ మరియు బిల్డింగ్ రూల్స్, సెల్ఫ్ సర్టిఫికేషన్ జి. ఒలపై తమ చాప్టర్ సభ్యులుతోపాటు, దాని అనుబంధ సభ్యులు అందరికి అవగాహనా కార్యక్రమము ఘనంగా జరిగింది. నెరెడ్కో కాకినాడ చాప్టర్ ప్రెసిడెంట్ పి.వి. వేణుగోపాలరావు అధ్యక్షత వహించగా అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, ప్లానింగ్ ఆఫీసర్ ఏ. సత్యమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కన్సల్టింగ్ ఇంజనీర్ పి.వి. వేణుగోపాల రావు ప్రభుత్వం విడుదల చేసిన కొత్త చట్టాలపై అవగాహనతో బాటు సభ్యులు అడిగిన సందేహాలను నివృతి చేసారు. ఈ కార్యక్రమంలో నెరెడ్కో జనరల్ సెక్రటరీ కె.ఉపేష్, ట్రెజరర్ వి. నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ వి.రమణమూర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డి. రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ పి. పృథ్వీరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వై. వెంకటేశ్వరరావుతో బాటు పెద్ద సంఖ్యల్లో బిల్డర్స్, డవలపర్స్, ఇంజనీర్లు, ఆర్కిటెక్చర్స్, ఎల్.టి.పి.లు, వేల్యూవర్స్ మరియు నిర్మాణ రంగంలో వ్యాపారము నిర్వహిస్తున్న వ్యక్తులు రాష్ట్ర నలుమూలల నుండి చాలా ఉత్సాహముగా సుమారు 120 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రములో పలువురు ఎల్.టి.పి లు సెల్ఫ్ సర్టిఫికేషన్ జి.ఓ.పై తమకు కలిగే ఇబ్బందులుపై పలు సందేహాలు వెలుబుచ్చారు. ఈ సందర్భంగా పలువురిని సత్కరించారు. ఈ కార్యక్రమం లో వేముగంటి రాము, డాక్టర్ వై వి పరశురామ్ మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలనుండి పలువురు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఏపీలో రైతులకు ఉచితంగా పరికరాలు.. రూ.2.18 లక్షల వరకు, పూర్తి వివరాలివే

అమరావతి : ఏపీ ప్రభుత్వం రైతులకు తీపికబురు చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 100 శాతం రాయితీపై సూక్ష్మ సేద్య పరికరాలు అందించనుంది. ఈ మేరకు పథకానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేశారు. ఐదెకరాల వరకు.. రూ.2.18 లక్షలు మించకుండా రైతులకు ఈ పథకాన్ని అమలు చేస్తారని తెలిపారు. ఈ మేరకు రాయతీ ఎలా ఉంటుందో ఉత్తర్వుల్లో అధికారులు స్పష్టంగా పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన రైతులకు 100 శాతం రాయితీపై సూక్ష్మ సేద్య పరికరాలు అందించనుంది. గరిష్ఠంగా ఐదెకరాల వరకు.. రూ.2.18 లక్షలు మించకుండా ఈ పథకాన్ని అమలు చేయబోతున్నట్లు వ్యవసాయ, సహకార శాఖ ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్‌కేవీవై (రాష్ట్రీయ కృషి వికాస యోజన)లో భాగంగా సూక్ష్మ సేద్య ప్రాజెక్టు కింద బిందు, తుంపర సేద్య రాయితీ వివరాలను వెల్లడించారు. అయితే గత ప్రభుత్వ హయాంలో 2022లో పథకాన్ని ప్రకటించారు.. అయితే 2022-23, 2023-24 సంవత్సరాల్లో నామమాత్రంగా అమలు చేశారు. దానికీ రూ.1,150 కోట్ల మేర బకాయిలు పెట్టారనే విమర్శలు ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం ద్వారా 2025-26లో రైతులకు ఇచ్చే డ్రిప్, స్ప్రింక్లర్ల సబ్సిడీ వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా డ్రిప్ పరికరాలను ఎస్సీ, ఎస్టీల్లో చిన్న, మధ్యస్థ రైతులకు ఐదెకరాల వరకు 100% రాయితీ ఇస్తారు. మిగిలిన చిన్న, మధ్యస్థ రైతులకు 90%, ఐటీడీఏ పరిధిలో 5-10ఎకరాల ఎస్సీ, ఎస్టీ రైతులకు 90%, కోస్తా జిల్లాల్లో 5-10ఎకరాల మధ్యస్థ రైతులకు 70%, రాయలసీమ, ప్రకాశం జిల్లాల మధ్యస్థ రైతులు, అదే పెద్ద రైతులకు 50% సబ్సిడీ ఇవ్వనున్నారు. స్ప్రింక్లర్లపై అన్ని క్యాటగిరీల రైతులకూ 50% సబ్సిడీ ఇస్తారు.. సబ్సిడీలో 27 నుంచి 33% కేంద్రం.. 17 నుంచి 67శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మరిన్ని వివరాలు, దరఖాస్తుపై స్థానికంగా రైతు సేవ కేంద్రం దగ్గర సమాచారం తెలుసుకోవచ్చు.

## శ్రీశైలం మల్లన్నకు కృష్ణా జిల్లా భక్తుడి ఖరీదైన కానుక..

అమరావతి : శ్రీశైలం మల్లన్నను దర్శించుకోవడానికి నిత్యం వేలమంది భక్తులు వస్తుంటారు.. భక్తులు మల్లన్నకు కానుకల్ని, విరాళాలను అందిస్తుంటారు. కొందరు కానుకల్ని నేరుగా ఆలయానికి, మరికొందరు విరాళాల్ని, ఇంకొదరు హుండీల్లో కానుల్ని చెల్లిస్తుంటారు. తాజాగా మరో భక్తుడు మల్లన్న ఆలయానికి ఖరీదైన కానుకను అందజేశారు. బంగారుపూత కలిగిన మకర తోరణాన్ని అందజేశారు. అలాగే తెనాలికి చెందిన భక్తుడు వెండి అఖండ దీపపు సెమ్మెను శ్రీశైలం ఆలయానికి ఇచ్చారు.నంద్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం దేవస్థానానికి మరో భక్తుడు ఖరీదైన కానుకను అందజేశారు. కృష్ణా జిల్లాకు చెందిన ఎం రామచంద్రరావు కుటుంబ సభ్యులతో కలసి బంగారుపూత కలిగిన మకరతోరణాన్ని మల్లన్నకు బహూకరించారు. మొత్తం 250 గ్రాముల ఈ మకర తోరణం విలువ రూ. 24,45,000 ఉంటుందని భక్తులు తెలిపారు. అలాగే తెనాలికి చెందిన కొడాలి కృష్ణచైతన్య 8 కేజీల వెండితో చేయించిన అఖండ దీపపు సెమ్మెను మల్లన్నకు బహూకరించారు. ఈ అఖండ దీపపు సెమ్మె విలువ రూ. 8,46,000 అని భక్తుడు తెలిపారు. ఈ మేరకు భక్తులు అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో మకరతోరణం, అఖండదీపాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భక్తుల్ని స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు, స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చ కులు శివప్రసాద్‌స్వామి, ఉమానాగేశ్వరశాస్త్రితో పాటుగా ఆలయ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, పర్యవేక్షకులు సి మధుసూదనరెడ్డి, కె. అయ్యన్నలు అందజేశా రు.శ్రీశైలం ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవా లకు హాజరుకావాలని గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డును దేవస్థానం తరఫున ఆహ్వానించారు. స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఈవో, అర్చకులు, వేదపండితులు ముఖ్యమంత్రిని కలిశారు.. బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రిక అందజేశారు. అనంతరం పండితులు వేదాశీర్వచనాలు పలికి స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం, జ్ఞాపిక బహూకరించారు. గవర్నర్, సీఎంతో పాటుగా ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిలకు సైతం ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈనెల 19 నుంచి మార్చి 1వ తేదీ వరకు శ్రీశైలం ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు.మరోవైపు శివ దీక్షాధారులు శ్రీశైలం కొండకు చేరుకొంటున్నారు. ఈ మేరకు వారకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు.. అయితే దీక్ష చేపట్టిన భక్తులకు ఉచిత దర్శనం కల్పిస్తున్నారు. గత పదేళ్ల నుంచి చంద్రావతి కల్యాణ మండపాన్ని వీరికోసం ప్రత్యేకంగా కేటాయిస్తున్నారు. శివదీక్ష భక్తులు దర్శనం కోసం చంద్రావతి కల్యాణ మండపం నుంచి నేరుగా కృష్ణదేవరాయ గోపురం దారిలో ప్రధానాలయంలోకి వెళతారు. వీరికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి సాంబారన్నం, పెరుగన్నం, మిఠాయి వడ్డిస్తున్నారు. ఈనెల 19 నుంచి 23 వరకు జ్యోతిర్ము డి కలిగిన వారికి మల్లికార్జునస్వామి స్పర్శ దర్శనాన్ని ఉచితంగా కల్పిస్తారు. ఆ తర్వాత బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు భక్తులందరికీ స్వామి, అమ్మవార్ల అలంకార దర్శనం ఉంటుంది. శివదీక్షా భక్తుల కోసం గణేశ్ ఫుడ్ కోర్ట్ పక్కన శివదీక్షా శిబిరాల్లో జ్యోతిర్ముడి విరమణకు ఏర్పాట్లు చేశారు. అలాగే దీక్ష విరమణ తర్వాత పాతాళగంగ మార్గంలోని దేవస్థానం కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించవచ్చు. అక్కడ కూడా వసతి కోసం డార్మెటరీలు, జల్లు స్నానం ఏర్పాట్లు చేశారు.

## ఏపీలో మహిళలకు తీపికబురు.. వారందరికి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో పథకాన్ని అమలు చేయడానికి సిద్ధమైంది. ఆదరణ 3 పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు వారి కుల వృత్తులువారికి పనిముట్లు పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే త్జాజాగా ప్రభుత్వం మరో కొత్త ఆలోచన చేస్తోంది. రాష్ట్రంలో 80 వేల మంది మహిళలకి శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని నియోజకవర్గం ప్రతి నియోజకవర్గానికి నాలుగు జెనరిక్ షాపులు ఇచ్చి దానికి కూడా 50% సబ్సిడీ ఇచ్చి షాపుల నిర్మాణం కూడా చేసి బీసీలను చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందకు అవకాశం ఇవ్వనున్నారు.రాష్ట్రంలో బీసీలకు వెన్నుదన్నుగా ఆదరణ 3.0 పథకం ప్రవేశపెట్టామని.. బీసీల్లో వెలుగులు నింపేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి సవితతోపాటు, సంబంధిత అధికారులతో బీసీ సమీక్షా సమావేశం నిర్వహించారన్నారు. ఈ సమావేశంలో ఆదరణ పథకాన్ని పునరుద్ధించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 80 వేల మంది బీసీ మహిళలకు శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్లు అందించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఆదరణ-3 పథకం ద్వారా బీసీలకు మేలు జరుగుతుందని.. ప్రతి నియోజకవర్గంలోనూ 50 శాతం రాయితీతో జనరిక్ మందుల షాపును ఏర్పాటు చేసి బీసీలకు ఉపాధి కల్పించనున్నట్టు తెలిపారు. కూటమి పాలనలో బీసీలందరూ సంతోషంగా ఉన్నారన్నారు.కుల వృత్తులు చేసుకునే బీసీ సోదరులకు ఉండే పథకమే ఆదరణ పథకమని.. ఆదరణ పథకాన్ని మొట్టమొదటిసారిగా చంద్రబాబు ప్రవేశపెట్టారు. బీసీల్లో ఎక్కువ మంది కుల వృత్తులు చేసుకుని జీవనం సాగించేవారేనని.. వారు ఇంకా అభివృద్ధి చెందాలంటే వారికి ఆధునిక పనిముట్లు అవసరమన్నారు. రాష్ట్రంలో ఆదరణ 2 పథకాన్ని చంద్రబాబు ప్రారంభించారని.. 2014-19 మధ్యన 135 కులాలకు 964 కోట్లతో నాలుగు లక్షల మందికి 90 శాతం సబ్సిడీతో ఆదరణ 2 పథకాన్ని చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. కుల వృత్తులను బట్టి పది వేలు, 20 వేలు, 30వేలు ఖరీదు చేసే ఆధునిక పనిముట్లను చంద్రబాబు కుల వృత్తులు చేసుకునేవారికి అందజేశారన్నారు. రాష్ట్రంలో కల్లు గీత కార్మికులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, గొర్రెల కాపరులకు, వడ్డెర, భవన నిర్మాణ కార్మికులు, నాయీ బ్రాహ్మణులు, రజకులు, చేనేత కార్మికులు, టైలరింగ్ చేసుకునే వాళ్లకి, పాల వ్యాపారం చేసుకునే వాళ్లకి, ఎలక్ట్రిషియన్స్ ఇలా కొన్ని లక్షల మందికి తోడ్పాటును ఇచ్చారు.కూటమి ప్రభుత్వం గౌడ కులస్తులకి రాష్ట్రవ్యాప్తంగా 10 శాతం మద్యం షాపుల్లో వాటా ఇచ్చి గీత కులాల్ని ఆదుకున్నారన్నారు. ఈ ఏడాది యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్తున్నామని.. గొర్రెలకు, పాడిగేదలకు, పశువులకు రుణాలు ఇవ్వాలని ఈ ఏడాది మొత్తం కూడా ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసి బీసీలను ముందుకు తీసుకెళ్తున్నాము అన్నారు.అలాగే ఆహారశుద్ధి విధానంలో భాగంగా సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే మహిళలు.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ట్రాన్స్‌జెండర్, విభిన్న ప్రతిభావంతులకు మూలధన పెట్టుబడిలో ప్లాంటు, యంత్రాలపై 45% రాయితీ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో ఇది 35% ఉండగా.. దీన్ని 45శాతానికి పెంచారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు ఇచ్చింది. విద్యుత్తు టారిఫ్‌లోనూ ప్రోత్సాహకాలు కల్పించారు. కొత్తగా సూక్ష్మ, చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసే ఎస్సీ, ఎస్టీలకు భూమి విలువలో 75% రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గరిష్ఠంగా రూ.25 లక్షల వరకు రాయితీ అందిస్తారు.

## ఏపీలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం.. వాళ్లకు డబ్బులు ఇవ్వొద్దు, చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

అమరావతి : ప్రజలే ఫస్ట్ అనే విధానంతో ప్రభుత్వం పనిచేస్తుందని, దీనికి అనుగుణంగా అన్ని శాఖల్లో, అన్ని స్థాయిల్లో అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఆయన పర్సెప్షన్ ట్రాకింగ్ సమీక్ష నిర్వహించారు. అలసత్వం, నిర్లక్ష్యం, అవినీతి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. అనేక కష్టాలు, సవాళ్లను అధిగమించి సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేస్తున్నామని, వీటి ఫలితాలు రావాలంటే వాటి అమలు అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని సీఎం అన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్ల అంశంపై కీలక ఆదేశాలు జారీ చేశారు. దీపం పథకం, ఆర్టీసీ సర్వీసులు, రేషన్ బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలపై ప్రజాస్పందనపై సమీక్ష నిర్వహించారు. దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలవరీ విషయంలో లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు రావడంపై ఆరా తీశారు.. అధికారుల నుంచి వివరణ కోరారు. 'ప్రభుత్వం ఉచితంగా సిలిండర్లు ఇస్తుంటే వాటిని డెలవరీ చేసే సమయంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి.. వీటిపై విచారణ చేపట్టాలి'అని చంద్రబాబు ఆదేశారు. లబ్ధిదారుల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు చంద్రబాబు. సిలిండర్ డెలవరీ అయిన 48 గంటల్లో డబ్బు ఖాతాకి జమ కావడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయని.. వెంటనే కారణాలు విశ్లేషించి సాంకేతికంగా ఉన్న సమస్యల్ని పరిష్కరించాలని సూచనలు చేశారు.రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల సేవలపై ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు ప్రతి ఆర్టీసీ బస్సులో క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉంచాలని.. అలాగే ఇప్పటికే బస్టాండ్లలో క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు.



ప్రయాణికులు బస్టాండ్లలో మౌలిక సదుపాయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారని.. వెంటనే అక్కడ సదుపాయాలను కల్పించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిశాఖ తిరిగి గాడిలో పడాలని.. ప్రజలకందించే సేవల్లో కచ్చితంగా మార్పు కనిపించాలి అన్నారు. పథకాలు, ఇతర అంశాలపై ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్‌పై చర్చించకుండా.. పొరపాట్లు, తప్పులు జరిగిన చోట సరిదిద్దాలని సూచించారు. అవినీతికి, నిర్లక్ష్యానికి ఛాన్స్ లేకుండా.. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి అన్నారు. ఇకపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తానని.. ఆయా పథకాలు, కార్యక్రమాల అమలు విషయంలో జిల్లాల వారీగా కూడా ర్యాంకులు కూడా కేటాయిస్తామన్నారు. వెనుకబడి ఉన్న జిల్లాల కలెక్టర్లు తగిన విధంగా పనిచేయాల్సి ఉంటుందన్నారు.రేషన్ సరకుల విషయంలో లబ్ధిదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారుల్ని చంద్రబాబు ప్రశ్నించారు. పంపిణీలో ఎక్కువ ధర తీసుకుంటున్నారని అక్కడక్కడా ఫిర్యాదులు వచ్చాయని.. రేషన్ వ్యవహారంలో అవినీతి ఉండకూడదన్నారు. ప్రభుత్వం ప్రజలే ఫస్ట్ అనే విధానంతో పని చేస్తోందని.. అందుకు తగిన విధంగా అన్ని శాఖల్లో, స్థాయిల్లో అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ఉండాలని సూచనలు చేశారు. 'ప్రతి ప్రభుత్వ శాఖలో పనితీరుపై పర్సెప్షన్ ట్రాకింగ్ చేస్తున్నాం.. ప్రజల నుంచి నేరుగా వస్తున్న ఈ ఫీడ్ బ్యాక్‌ను ప్రాతిపదికగా తీసుకుని పనితీరు మెరుగుపర్చుకోవాలి' అని చంద్రబాబు సూచించారు. అలాగే గ్రామాల్లోని 5,859 చెత్త నుంచి కంపోస్ట్ తయారీ కేంద్రాల పనితీరుపై ఫీడ్ తీసుకున్నారు. ఈ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచనలు చేశారు. మొక్కుబడి పనితీరుతో మార్పు రాదని.. గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి పాలనలో స్పష్టమైన వ్యత్యాసం కనిపించేలా మార్పు వచ్చింది అనే అభిప్రాయం వ్యక్తం అయ్యేలా అన్ని వ్యవస్థలు పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు.

## కడియం నర్సరీలో ఈ చెట్టు ధర ఏకంగా రూ.35 లక్షలు.. ప్రత్యేకత ఏంటంటే!




కడియం : నర్సరీలో ఖరీదైన చెట్టు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. శివాంజనేయ నర్సరీ యజమాని పోలరాజు రెడు చెట్లని విదేశాల నుంచి ఒక్కొక్కటి రూ.35లక్షలకు కొనుగోలు చేసి తీసుకొచ్చినట్లు తెలిపారు. షిప్ ద్వారా తీసుకొచ్చేందుకు 75 రోజుల సమయం పట్టింది. ఒక్కో చెట్టు రవాణాకు రూ.10 లక్షలు ఖర్చు చేసినట్లు పోలరాజు తెలిపారు. ఈ చెట్టుకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా కడియంలోని నర్సరీలకు ఫేమస్. అక్కడి నర్సరీల్లో అరుదైన మొక్కలు, వృక్షాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. ఇక్కడ మొక్కల కోసం పొరుగు రాష్ట్రాల నుంచి కూడా కొందరు వస్తారు. అయితే కడియ నర్సరీల్లో రైతులు రాబోయే రోజుల్లో మరింత గుర్తింపు తెచ్చేలా.. ప్రపంచవ్యాప్తంగా జరిగే వన పోటీల్లో ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణ వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. కడియపులంకకు చెందిన ఓ రైతు వినూత్నమైన ప్రయోగం చేస్తున్నారు. విదేశాల నుంచి అరుదైన రెండు వృక్షాలను ప్రత్యేకంగా తెప్పించారు.కడియం మండలం కడియపులంకలో శివాంజనేయ నర్సరీ ఉంది. ఈ నర్సరీ యజమాని మల్లు పోలరాజు విదేశాల నుంచి.. ఒక్కొక్కటి రూ.35 లక్షల విలువ చేసే 135 ఏళ్ల వయసున్న రెండు వృక్షాలను తెప్పించుకున్నారు. ఈ భారీ వృక్షాలను విదేశాల నుంచి సముద్రం మీదుగా షిప్‌లో ప్రత్యేక కంటెయినర్‌లో తీసుకొచ్చారు. మూడు రోజుల క్రితం రెండు చెట్లు నర్సరీకి వచ్చాయని పోలరాజు చెప్పారు. ఈ చెట్టు పేరు సిల్క్‌ఫ్లోస్ ట్రీ కాగా.. శాస్త్రీయనామం ఖోరీసియా స్పీసియోసా. ఈ చెట్ల రవాణాకు 75 రోజులు పట్టగా.. ఒక్కో చెట్టుకు రవాణాకు రూ.10 లక్షలు ఖర్చు అయ్యింది. ఈ చెట్లను ఎక్కువగా స్టార్‌హొటల్స్, విల్లాలు, భారీ భవనాల దగ్గర అలంకరణ కోసం ఉంచుతారు. ఈ చెట్లకు డిమాండ్ ఎక్కువ ఉంటుందని పోలరాజు చెబుతున్నారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఇజ్రాయెల్ అంతర్జాతీయ స్థాయి గార్డెన్ సెంటర్ నెలకొల్పేందుకు ఆసక్తిగా ఉంది. ఈ మేరకు ఇజ్రాయెల్ ప్రతినిధులు విజయవాడలోని ఏడీసీ (అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ప్రధాన కార్యాలయంలో సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి లక్ష్మీపార్థసారథితో సమావేశం అయ్యారు.. తమ ప్రతిపాదనలను సీఎండీకి వివరించారు. గార్డెన్ సెంటర్‌లో శీతోష్ణస్థితిని బట్టి పెంచగలిగే వివిధ రకాల పండ్లు, పూలు, కూరగాయల గురించి వివరించారు. అంతేకాదు ఇజ్రాయెల్ ప్రతినిధులు వారి సొంత నర్సరీల్లో పండించిన కూరగాయలు, ఇతర ఉత్పత్తులను ఈ సమావేశానికి తీసుకురావడం విశేషం.

## ఏపీలో ఉపాధి హామీ కూలీలకు పండగే.. మరో 50 పెంచుతూ నిర్ణయం

అమరావతి :ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒక్కో కుటుంబానికి ఇప్పటికే లభిస్తున్న వంద పనిదినాలతో పాటు అదనంగా మరో 50 రోజులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కరువు మండలాలకు సంబంధించిన జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు పంపారు. కరువు మండలాల్లో ప్రతి కుటుంబానికి 150 రోజుల పనిదినాలు అమలు చేయాలన్నారు. శ్రీసత్యసాయి, అన్నమయ్య, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాలకు చెందిన 54 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధి హామీ కూలీలకు తీపికబురు చెప్పింది. కరవు మండలాల్లో ఉపాధి పని దినాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. తాజా నిర్ణయంతో పని దినాలు 150 రోజులకు పెరిగాయి.. ఇప్పటికే 100 పని దినాలు వినియోగించుకున్న కరువు మండలాల్లోని కుటుంబాలు మార్చి నెలాఖరులోగా మిగతా 50 ఉపయోగించుకోవచ్చు. వెంటనే ఈ 50 అదనపు పని దినాలు అమలులోకి వస్తాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. అదనపు పని దినాలపై ఆయా గ్రామాల్లో ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వుల్లో సూచించారు.ఖరీఫ్-2024 కరవు ప్రభావిత చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం, సత్యసాయి, కర్నూలు జిల్లాల్లోని 54 మండలాల్లో ఉపాధి పథకంలో అదనపు పని దినాల కోసం ఏపీ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. ఆ వెంటనే కేంద్రం ఆమోదం తెలియజేయడంతో.. అదనంగా 50 పని దినాలు పెంచారు. జాబ్ కార్డు కలిగిన ఒక్కో కుటుంబానికి నిబంధనల ప్రకారం ఏడాదికి 100 పని దినాలు కల్పిస్తారు. అయితే కరవు మండలాల్లో అదనంగా మరో 50 పని దినాలు కల్పించి కూలీలను ఆదుకోవాలని ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తిని కేంద్రం అంగీకరించింది. గత ఐదేళ్లలో కరవు మండలాల్లో కూలీలకు అదనపు పని దినాలు కల్పించడం ఇదే మొదటిసారి అంటు



న్నారు.ఏపీలో రేషన్ డీలర్ల కమీషన్, నిత్యావసరాల రవాణా నిమిత్తం ప్రభుత్వం రూ.210.44 కోట్లకు పాలనా అనుమతి మంజూరు చేసింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి సౌరభ్‌గౌర్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ప్రజా గ్రంథాలయాల శాఖ డైరెక్టర్‌గా కృష్ణమో హన్‌ను నియమించారు. బీసీ సంక్షేమ శాఖలో అదనపు డైరెక్టర్‌గా ఉన్న ఆయన.. డిప్యుటేషన్‌పై ఏడాది కాలానికి పాఠశాల విద్యా శాఖకు వచ్చారు. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ ప్రభుత్వం 21వ విడత ఎర్రచందనం వేలానికి ప్రభుత్వం సిద్ధమైంది. మొత్తం 905.671 టన్నుల ఎర్రచందనాన్ని విక్రయించటం కోసం గ్లోబల్ ఈ టెండర్లు పిలుస్తోంది. ఈ మేరకు ఏ, బీ, సీ గ్రేడుల సరకును ఫిబ్రవరి 28న తొలి దశ, మార్చి 6న రెండో దశ, మార్చి 13న మూడో దశ వేలం వేయనుంది. ఈ మేరకు అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, అనంతరాము ఉత్తర్వులు జారీ చేశారు. బిడ్ల ప్రారంభ ధర నిర్ణయించేందుకు అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆసక్తి ఉన్నవారు ఎర్రచందనం కోసం టెం డర్లు దాఖలు చేయాలని అధికారులు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# పరుగులు పెడుతున్న పసిడి ధరలు.. మళ్లీ బంగారం రేటు ఎంత పెరిగిందంటే..

అమరావతి :బులియన్ మార్కెట్‌లో పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు పెరుగుతూ వస్తున్నాయి.. బంగారం ధర రికార్డులన్నింటిని బద్దలు కొట్టి ఆల్ టైం హైకి చేరుకుంది.. వెండి కూడా లక్ష మార్కు దాటి పరుగులు తీస్తోంది. వాస్తవానికి మార్కెట్‌లో బంగారం, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిస్థితులు, పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. అయితే.. తాజాగా బంగారం ధర స్వల్పంగా పెరగగా.. సిల్వర్ ధర స్వల్పంగా తగ్గింది. మంగళవారం (18 ఫిబ్రవరి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.79,410, 24 క్యారెట్ల బంగారం ధర రూ.86,630 గా ఉంది. వెండి కిలో ధర రూ. 100,400 గా ఉంది. 10గ్రాముల బంగారంపై రూ.10 మేర ధర పెరగగా.. వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది. కాగా.. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి.

బంగారం ధరలు..

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.79,410, 24 క్యారెట్ల ధర రూ.86,630 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.79,410, 24 క్యారెట్ల ధర రూ.86,630 గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.79,560, 24 క్యారెట్ల ధర రూ.86,780 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.79,410, 24 క్యారెట్ల ధర రూ.86,630 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.79,410, 24 క్యారెట్లు రూ.86,630 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.79,410, 24 క్యారెట్ల ధర రూ.86,630 గా ఉంది.

వెండి ధరలు..

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,07,900

విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,07,900

ఢిల్లీలో వెండి కిలో ధర రూ.1,00,400 లుగా ఉంది.

ముంబైలో రూ.1,00,400 గా ఉంది.

బెంగళూరులో రూ.1,00,400

చెన్నైలో రూ.1,07,900 లుగా ఉంది.

## అర్ధరాత్రి నడిరోడ్డుపై లగ్జరీ కారు బీభత్సం..



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని లోధి రోడ్ ప్రాంతంలో మంగళవారం రాత్రి ఓ లగ్జరీ కారు భీభత్సం సృష్టించింది. వేగంగా వస్తున్న రెడ్ కలర్ ఆడీ కారు రోడ్డుపై వెళ్తున్న స్కూటీని ఢీకొట్టి.. అనంతరం ఆ పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీపై ఉన్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ట్రామా సెంటర్‌కు తరలించారు. అనంతరం ఆడీ కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రమాద స్థలంలో కొందరు వ్యక్తులు ప్రమాద దృశ్యాలను చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ వీడియో దృశ్యాలలో ఎరుపు రంగు ఆడి కారు నుజ్జునుజ్జు అయినట్లు కనిపిస్తోంది.లోధి రోడ్డులోని జోర్ బాగ్ పోస్ట్ ఆఫీస్ సమీపంలో ఆడీ కారు.. స్కూటీని ఢీ కొట్టినట్లు గురించి పోలీస్ స్టేషన్ లోధి కాలనీకి ్రూజ=% కాల్ వచ్చిందని, తాము వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని స్కూటీపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు గాయపడటంతో వెంటనే ట్రామా సెంటర్‌కు తరలించామని ఓ పోలీస్ అధికారి తెలిపారు. ప్రస్తుతం గాయపడిన బాధితుల ఆరోగ్యం నిలకడగా ఉండని, వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. నిందితుడు కారు డ్రైవర్‌ను కూడా అరెస్టు చేశామని తెలిపారు. నిందితుడిపై 281/125(%ఖ) దీచీూ సెక్షన్ కింద కేసు నమోదు చేసి, తదుపరి విచారణ జరుగుతోందని వెల్లడించారు.

**మరో ఘటన.. పెళ్లింటి నుంచి వస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం.. ఐదుగురు మృతి! 20 మందికి గాయాలు**

మధ్యప్రదేశ్‌లో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం ఉదయం భిండ్ జిల్లాలో డంపర్ ట్రక్కు వ్యాన్‌ను ఢీకొట్టడంతో ముగ్గురు మహిళలు సహా ఐదుగురు మృతి చెందగా, 20 మంది గాయపడ్డారు. జవహర్‌పుర గ్రామ సమీపంలో తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో ఒక వివాహ కార్యక్రమం నుంచి కొంతమంది వ్యక్తులు తిరిగి వస్తుండగా ఈ సంఘటన జరిగిందని భిండ్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) అసిత్ యాదవ్ తెలిపారు.

## 'ఏఐ శత్రువు కాదు.. తెలివిగా వాడుకోవాలి' పరీక్షా పే చర్చలో టెక్నికల్ గురూజీ సూక్తులు

న్యూఢిల్లీ : పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ప్రధాని నరేంద్ర మోదీ యేటా 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 10వ తేదీన ఢిల్లీలో జరిగింది. పరీక్షా పే చర్చ 2025 3వ ఎపిసోడ్‌లో టెక్నికల్ గురూజీగా ప్రసిద్ధి చెందిన యూట్యూబర్ గౌరవ్ చౌదరి, ఎడెల్వీస్ మ్యూచువల్ ఫండ్ యొక్క వీణ, జజూ రాధిక గుప్తా పాల్గొన్నారు. విద్యార్థులు ఏఐని తెలివిగా ఎలా ఉపయోగించవచ్చనే దానిపై పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

టెక్నాలజీకి బానిస కాకూడదు.. యజమానిలా వాడుకోవాలి

సాంకేతికత తమను నియంత్రించనివ్వకుండా దానినే నియంత్రించుకోవాలని గౌరవ్ చౌదరి విద్యార్థులకు సూచించారు. సాంకేతికతకు బానిసలుగా కాకుండా దానిలో మాస్టర్స్‌గా మారడం నేర్చుకోవాలని అన్నారు. ప్రతి చిన్న దానికీ టెక్నాలజీపై ఆధారపడకుండా దానిని ఓ సహాయకారిగా మాత్రమే ఉపయోగించడం నేర్చుకోవాలని సూచించారు.

ఏఐ ని ఒక సాధనంగా పరిగణించాలి

ఏఐని అధ్యయనాలకు సహాయపడే సాధనంగా పరిగణించాలని, దృష్టిని మళ్లించేదిగా ఉండకూడదని పేర్కొన్నారు. ఏఐ పరిశోధనలకు ఉపయోగకరంగా ఉన్నప్పటికీ, దానిపై అతిగా ఆధారపడటం వల్ల నిజమైన అభ్యాసం కుంటుపడుతుందని గౌరవ్ చౌదరి అన్నారు.

కనీసం నిర్ణయాలైనా స్వంతంగా తీసుకోవాలి

రాధిక గుప్తా మాట్లాడుతూ.. విద్యార్థులు ఏఐ-జనరేటెడ్ సమాధానాలను గుడ్డిగా విశ్వసించే బదులు తమంతట తాముగా ఆలోచించుకోవాలని, కనీసం నిర్ణయాలైనా స్వంతంగా తీసుకోవాలని కోరారు. స్వతంత్ర నిర్ణయం తీసుకునే నైపుణ్యాలను పెంపొందించుకోవడం పరీక్షలకు మించి విజయానికి కీలకమని పేర్కొన్నారు.

పరీక్షలకు ఏఐ ని తెలివిగా ఉపయోగించుకోవాలి

టెక్నాలజీని సరిగ్గా ఉపయోగించినట్లయితే పరీక్షల సమయంలో ఏఐ బలేగా సహాయపడుతుందని రాధిక గుప్తా అన్నారు. చేయవలసిన పనుల జాబితాలను తయారు చేయడం, అధ్యయన పురోగతిని ట్రాక్ చేయడం, ఏఐ-ఆధారిత ప్లానర్‌లను ఉపయోగించడం వంటి సాధారణ వ్యూహాలు ఉత్పాదకతను పెంచుతాయి. అయితే విద్యార్థులు చదువుకునే సమయంలో వినోదం కోసం సాంకేతికతను అతిగా ఉపయోగించకుండా జాగ్రత్త పడాలని అన్నారు.

టెక్నాలజీని దాటి జీవితాన్ని ఆస్వాదించడం నేర్చుకోండి

టెక్నికల్ గురూజీ గౌరవ్ చౌదరి మాట్లాడుతూ.. విద్యార్థులు స్క్రీన్‌లకు దూరంగా జీవితాన్ని అనుభవించాలని గుర్తు చేశారు. డిజిటల్ సాధనాలు ఉపయోగకరంగా ఉన్నప్పటికీ, అవి నిజ జీవిత పరస్పర చర్యలను, వ్యక్తిగత వృద్ధిని భర్తీ చేయకూడదని అన్నారు. టెక్నాలజీ నుంచి విరామం తీసుకోవడం వల్ల మనస్సు విశ్రాంతి పొంది మెరుగ్గా పనిచేస్తుందని సూచించారు. ఏఐ మన జీవితాలకు శత్రువు కాదని, అయితే దానిని సరైన మార్గంలో వినియోగించినప్పుడే ఫలితం ఉంటుందని అన్నారు.

## నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్ నియామకం.. రాష్ట్రపతి ఆమోదం



న్యూఢిల్లీ : భారత నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్ (61) నియమితులయ్యారు. ఎన్నికల కమిషనర్ (ఈసీ)గా వివేక్ జోషిని ఎంపిక చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని త్రిసభ్య సెలక్షన్ కమిటీ ఖరారు చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ (ఈసీ) పదవిని చేపట్టబోయే వ్యక్తుల పేర్లను ఈ నోటిఫికేషన్లలో వెల్లడించారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రాం మేఘ్వాల్ నేతృత్వంలోని సెర్చ్ కమిటీ ప్రతిపాదించిన ఐదుగురు అభ్యర్థుల జాబితాలో జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా ఎంపిక చేశారు.దీంతో సెలక్షన్ కమిటీ ఖరారు చేసిన నూతన సీఈసీని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సిఫార్సు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అనంతరం సోమవారం రాత్రి భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 19న జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ ఈ పదవిలో 2029 జనవరి 26 దాకా కొనసాగుతారు. అలాగే ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్ స్థానంలో హరియాణా కేడర్ ఐఏఎస్ అధికారి అయిన డాక్టర్ వివేక్ జోషిని నియమించారు.కాగా ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి 2023లో తీసుకొచ్చిన చట్టం ప్రకారం ఇవి తొలి ఎంపికలు కావడం విశేషం. ప్రస్తుత సీఈసీగా కొనసాగుతున్న రాజీవ్ కుమార్ పదవీకాలం (ఫిబ్రవరి 18) మంగళవారంతో ముగియనుంది. ఆయన తర్వాత సాధారణంగా ఎన్నికల కమిషనర్‌లలో సీనియర్‌ను సీఈసీగా నియమిస్తుంటారు. ఈసారి కూడా దానినే కొనసాగిస్తూ అత్యంత సీనియర్ అయిన జ్ఞానేశ్ కుమార్‌ను సీఈసీగా ఎంపిక చేశారు. జ్ఞానేశ కుమార్ కేరళ క్యాడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఈయన 2024 మార్చిలో ఎన్నికల కమిషనర్ (ఈసీ)గా నియమితులయ్యారు. కొత్త సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పర్యవేక్షణలోనే బిహార్, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. జ్ఞానేశ్ కుమార్ కేంద్ర హోంశాఖలో పని చేస్తున్న సమయంలో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లు రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు.

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్.. వచ్చే మూడేళ్లలో 30 వేల మందికి ఉద్యోగాలు: మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్ : వచ్చే మూడేళ్లలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీటెక్, డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులు 30 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) శిక్షణ కోర్సు ద్వారా ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. బీఎఫ్ఎస్ఐ-స్కిల్లింగ్ కోర్సులో శిక్షణకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ ఆదివారం అర్హత పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఈ ప్రకటన విడుదల చేశారు. అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ ఏడాది జులై వరకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వీరికి బ్యాంకింగ్ ఆపరేషన్స్, ఫైనాన్షియల్ మార్కెట్స్, ఇన్సూరెన్స్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్, సాఫ్ట్‌వేర్, ప్రోగ్రామింగ్, అప్లికేషన్ అండ్ డేటాబేస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, సాఫ్ట్ స్కిల్స్ తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారందరికీ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ)కు సంబంధించిన హైదరాబాద్‌లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ)లో ప్లేస్‌మెంట్స్ కల్పిస్తామన్నారు. ఈ కోర్సు ద్వారా ఏటా 10 వేల మంది బీటెక్, డిగ్రీ పట్టభద్రులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వీరిలో 5 వేల మంది ఇంజినీరింగ్, మరో 5 వేల మంది డిగ్రీ పూర్తి చేసిన వారు ఉంటారు. ఈ కోర్సు నిర్వహణ ఖర్చును ఎక్విప్ సంస్థ, బీఎఫ్ఎస్ఐల కన్సార్షియం భరిస్తుంది.శిక్షణ పొందే విద్యార్థులు స్వల్పమొత్తంలో అడ్మిషన్ ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. ఇలా అభ్యర్థుల నుంచి ఒక్కసారి మాత్రమే రూ.5 వేలు వసూలు చేస్తారు. ఇప్పటికే రెండు బ్యాచ్‌లు విజయవంతంగా కోర్సు పూర్తి చేసుకున్నాయి. మూడో బ్యాచ్ కోసం ఆదివారం అర్హత పరీక్ష నిర్వహించగా.. త్వరలోనే మెరిట్ లిస్ట్ వెల్లడిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఉద్యోగ ప్రకటనల కోసం అభ్యర్థులు స్కిల్ యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## శివరాత్రి తెల్లారే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్.. తలపట్టుకుంటున్న అభ్యర్థులు.. కారణం ఏంటంటే..



అమరావతి :శివుడి ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదంటారు.. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ డేట్ కూడా శివయ్య ఆజ్ఞతోనే ఫిక్స్ అయినట్టుగా ఉంది. పోటీలో ఉన్న అభ్యర్థులు అటు ఓటరును ప్రాపకం చేసుకోవడంతో పాటు ఇటు శివయ్య అనుగ్రహం కోసం ప్రయత్నించక తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. ఈ నెల 26న శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు శివాలయాలను సందర్శించుకునే అవకాశం ఉంటుంది. నది తీరాల్లో అయితే పుణ్య స్నానాలు చేసి ఆలయాల్లో శివనామస్మరణ చేస్తుంటారు. అంతేకాకుండా అదే రోజు రాత్రి జాగాహరణ చేస్తుంటారు. చాలా మంది కూడా పుణ్య క్షేత్రాలకు వెళ్లి శివయ్య సన్నిధిలోనే నిద్రాహారాల జోలికి వెళ్లకుండా రోజంతా గడుపుతారు. అయితే.. మరునాడే 27న పట్టభద్రుల ఎమ్మెల్సీతో పాటు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉండడంతో శివరాత్రి రోజున ఉపవాసం, జాగాహరణ చేసిన వారు పోలింగ్ కేంద్రాల వరకు వచ్చి ఓట్లేసే అవకాశం ఉంటుందా లేదా అన్న భయం అభ్యర్థులకు పట్టుకుంది.శివరాత్రి రోజున నిలాహారం, జాగాహారం చేసినందున మరునాడు రెస్ట్ తీసుకునేందుకే చాలా మంది మొగ్గు చూపుతుంటారు. వీరిలో తమ ఓటర్లు కూడా ఉండే అవకాశం ఉంటుందన్న ఆందోళన అభ్యర్థులను వెంటాడుతున్నట్టుగా ఉంది. అయితే శివరాత్రి ఎఫెక్ట్ పోలింగ్ శాతంపై పడకుండా ఉండేందుకు ఇప్పటి నుండే అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకునే పనిలో నిమగ్నం అయ్యారు.హుస్నాబాద్ పట్టణంలో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. శివరాత్రి తెల్లవారే పోలింగ్ జరుగుతున్నందున ఓటర్లు ఖచ్చితంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు వేయాలని సూచించారు.. మధ్యాహ్నం 3 గంటల వరకే పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. శివరాత్రి రోజున జాగాహరణ చేసిన వారంతా మరునాడు రెస్ట్ తీసుకుని సాయంత్రం కల్లా ఓటు వేయవచ్చన్న ధీమాతో ఉన్నట్టయితే సమయం ముగిసిపోతుందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని మంత్రి సూచించారు. అభ్యర్థులను తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించడమే కాకుండా పోలింగ్ కేంద్రాలకు ఖచ్చితంగా చేరుకునే విధంగా ఓటర్లను కోరాల్సిన పరిస్థితి ఎదురయింది.శివరాత్రి ఎఫెక్ట్ కారణంగా ఓటర్లు పోలింగ్ లో పాల్గొనేందుకు ఆసక్తి చూపనట్టయితే తమ తలరాతలు మారే ప్రమాదం ఉంటుందని అభ్యర్థులు ముందుగానే వారిని అప్రమత్తం చేయాల్సిన పరిస్థితి కూడా తయారైంది. ఏది ఏమైనా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో గెలుపోటములు ఎలా ఉంటాయోనన్న ఆలోచనతో పాటు పోలింగ్ ఎంత మేర అవుతుందోనన్న ఆందోళన కూడా మొదలైనట్టుగా ఉంది.అయితే.. పోలింగ్ తగ్గే అవకాశం ఉండటంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. అయితే.. నోటిఫికేషన్ జారీ చేసే సమయంలో రాజకీయ పార్టీలు.. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లలేదు. వరుసగా సెలవుల కారణంగా పోలింగ్ తగ్గే అవకాశాలు ఉండటంతో అటు అభ్యర్థులు, ఇటు అధికారులు ఓటర్లకు సూచనలు చేస్తున్నారు.

# Who Is Gyanesh Kumar, New Chief Election Commissioner Whose Tenure Will Last Till 2029?



Election Commissioner Gyanesh Kumar was appointed as the next Chief Election Commissioner (CEC) on Monday, 17 February 2025, as announced by the Law Ministry.He is the first CEC to be appointed under a new law governing the selection of members of the Election Commission (EC).

Gyanesh Kumar appointed as next Chief Election Commissioner

His tenure will last until January 26, 2029, just before the Election Commission is expected to declare the schedule for the next Lok Sabha elections.Kumar was appointed following a meeting of a three-member committee chaired by Prime Minister Narendra Modi in New Delhi. He is set to assume office on Wednesday, 19 February 2025, the same day the Supreme Court is scheduled to hear a challenge against the law under which his selection was made.As the senior-most Election Commissioner after outgoing CEC Rajiv Kumar, Gyanesh Kumar was the natural choice for the position.

Background and Career

Gyanesh Kumar, a retired Indian Administrative Service (IAS) officer from the Kerala cadre (1988 batch), previously served as the Union Cooperation Secretary before retiring on 31 January 2024. He was subsequently appointed as Election Commissioner on 14 March 2024.During his tenure in the Union Home Ministry, he played a pivotal role in executing decisions following the abrogation of Article 370 in Jammu and Kashmir.

Education and Professional Experience

Kumar completed a B.Tech in Civil Engineering from the Indian Institute of Technology (IIT), Kanpur.He further studied Business Finance at ICFAI, India, and Environmental Economics at the Harvard Institute for International Development (HIID), USA.In Kerala, he held several key positions, including Assistant Collector of Ernakulam, Sub-Collector of Adoor, Managing Director of the Kerala State Development Corporation for SC/ST, and Municipal Commissioner of Cochin.As Secretary to the Kerala government, he managed portfolios such as finance resources, fast-track projects, and public works.At the central level, Kumar gained extensive experience serving as Joint Secretary in the Ministry of Defence, as well as Joint Secretary and Additional Secretary in the Ministry of Home Affairs. He also held the positions of Secretary in the Ministry of Parliamentary Affairs and the Ministry of Cooperation before his retirement.

Upcoming Elections

As the 26th Chief Election Commissioner, Kumar will oversee several crucial elections, including the Bihar Assembly elections later this year.In 2026, he will be responsible for conducting the Kerala and Puducherry Assembly elections, as well as the Assembly elections in Tamil Nadu and West Bengal.

# Supreme Court Irked Over Multiple Fresh Pleas On Places Of Worship Act, Lists Pending Ones In April

Expressing displeasure over several fresh pleas, the Supreme Court on Monday said a three-judge bench will hear in April the only post-notice pending petitions related to validity of the Places of Worship (Special Provisions) Act, 1991 which mandates the religious character of a place to be maintained as it existed on August 15, 1947.The top court, however, granted liberty to the petitioners like Samajwadi Party leader and Kairana MP Iqra Choudhary, who have filed the pleas recently and notices have not been issued on them, to file applications for intervention in pending ones by citing new legal grounds.Dismissing fresh petitions, on which notices were not issued yet, a bench comprising Chief Justice Sanjiv Khanna and Justice Sanjay Kumar said, "The writ petitioners can file an (intervention) application raising new grounds." "We are constrained to pass this order after taking note of the number of fresh petitions filed. The pending writ petitions, which have no notices, stand dismissed with liberty to file an application raising additional grounds, if any. The new IA will only be allowed if there is any new point or new legal issue that has not been raised in the pending petitions," the bench said.It then listed the batch of petitions and cross ones pertaining to the 1991 law in the week commencing April 1 before a three-judge bench.At the outset, the CJI said, "People keep on filing fresh petitions alleging that they have raised new grounds…It will become impossible for us to deal with the petitions besides whatever has already been filed."Senior advocate Dushyant Dave agreed to the bench and said no fresh plea be allowed on the issue.Another senior advocate Vikas Singh, appearing for one of the old petitioners, raised the issue of non-filing of the response by the Centre to the petitions and said the last opportunity be given to the government for this purpose.Earlier in the day also, the CJI expressed displeasure over filing of many fresh cases. The bench also indicated that it may not take up the pending scheduled petitions, heard earlier by a three-judge bench, during the day as it was sitting in a combination of two judges."We might not be able to take it up", the CJI said when senior advocate Indira Jaising, appearing for a litigant, mentioned a fresh plea for hearing during the day. At the outset of the day's proceedings, the senior advocate mentioned the matter."There is a limit to which petitions can be filed. So many IAs (interim applications) have been filed… we might not be able to take it up", the CJI said, adding that a date may be given in March.The top court, through its December 12, 2024 order, effectively stalled proceedings in about 18 lawsuits filed by various Hindu parties seeking survey to ascertain original religious character of 10 mosques, including Gyanvapi at Varanasi, Shahi Idgah Masjid at Mathura and Shahi Jama Masjid at Sambhal where four people died in clashes. It had then listed all the petitions for an effective hearing on February 17.Post December 12, several petitions have been filed, including by AIMIM chief Asaduddin Owaisi, Samajwadi Party leader and Kairana MP Iqra Choudhary and the Congress Party, seeking effective implementation of the 1991 law.The Akhil Bhartiya Sant Samiti, a Hindu outfit, had moved the top court seeking to intervene in cases filed against the validity of provisions of the 1991 law.Earlier, the bench was hearing about six petitions, including the lead one filed by lawyer Ashwini Upadhyay, challenging various provisions of the 1991 law.The law prohibits conversion of any place of worship and provides for the maintenance of the religious character of any place of worship as it existed on August 15, 1947.However, the dispute relating to Ram Janmabhoomi-Babri Masjid at Ayodhya was kept out of its purview.Muslim bodies like Jamiat Ulama-i-Hind seek strict implementation of the 1991 law to maintain communal harmony and to preserve the present status of mosques, sought to be reclaimed by Hindus on grounds that they were temples before invaders razed them.On the other hand, petitioners like Updhyay have sought setting aside of Sections 2, 3 and 4 of the Act.Among the reasons was also the contention that these provisions took away the right of judicial remedy to reclaim a place of worship of any person or a religious group."Ultimately, we will have to hear the arguments," the bench had said, observing the primary issue was with regard to Section 3 and 4 of the 1991 law.While Section 3 deals with the bar of conversion of places of worship, Section 4 pertains to declarations as to the religious character of certain places of worship and bar of jurisdiction of courts, etc.The Gyanvapi Mosque management committee, in its intervention plea, opposed several pending petitions that challenge the constitutional validity of the 1991 law.The mosque committee listed a series of contentious claims made over the years concerning various mosques and dargahs (shrines), including the Shahi Idgah Masjid in Mathura, the Quwwat-ul-Islam Mosque near Delhi's Qutub Minar, the Kamal Maula Mosque in Madhya Pradesh, and others.It, therefore, said the

# Delta Airlines Plane Flips Upside Down On Landing In Toronto Airport, Badly Hurt Child Among 17 Injured




A Delta Airlines plane flipped upon arrival at Toronto's Pearson Airport and ended up on its roof Monday, injuring 17 people including three who are in critical condition.The airport confirmed on X that an "incident" occurred with the Delta flight from Minneapolis and that 76 passengers and four crew are accounted for. Delta said in a statement the accident happened at 3:30 pm.Video from the scene shows the Mitsubishi CRJ-900LR upside down on the snowy tarmac as emergency workers hose it down.The plane was somewhat obscured by snow from a winter storm that hit Toronto over the weekend.Orange air ambulance said it was transporting one paediatric patient to Toronto's SickKids hospital and two adults with critical injuries to other hospitals in the city. "Emergency teams are responding," the airport said in a post on the social platform X. "All passengers and crew are accounted for."It is too early to say what caused the plane to flip but weather may have played a factor. According to the Meteoro logical Service of Canada, the airport was experiencing blowing snow and winds of 51 kilometres per hour gusting to 65 kilometres per hour. The temperature was about minus 8.6 degrees Celsius. "It's very rare to see something like this," said John Cox, CEO of aviation safety consulting firm Safety Operating Systems in St Petersburg, Florida."We've seen a couple of cases of takeoffs where airplanes have ended up inverted, but it's pretty rare." Cox, who flew for US Air for 25 years and has worked on NTSB investigations, said the CRJ-900 aircraft is a proven aircraft that's been in service for decades and does a good job of handling inclement weather."The weather conditions were windy. The wind was out of the west at 27 to 35 knots, which is about 38 miles an hour. So it was windy. But the airplanes are designed and certified to handle that. The pilots are trained and experienced to handle that."The US Federal Aviation Administration said in a statement that the Transportation Safety Board of Canada would head up the investigation and provide any updates.The National Transportation Safety Board said it is leading a team of US investigators to assist in the Canadian investigation. It is at least the fourth major aviation mishap in North America in the past month.A commercial jetliner and an Army helicopter collided near the nation's capital on January 29, killing 67 people.A medical transportation plane crashed in Philadelphia on January 31, killing the six people on board and another person on the ground and 10 were killed in a plane crash in Alaska. Delta said in a statement that "initial reports were that there are no fatalities"."Several customers with injuries were transported to area hospitals. Our primary focus is taking care of those impacted," the airline added.Ontario's Premier Doug Ford said on X he is "relieved there are no casualties after the incident at Toronto Pearson." Toronto is the capital of Ontario."Provincial officials are in contact with the airport and local authorities and will provide any help that's needed," Ford said.Endeavor Air, based in Minn eapolis, is a subsidiary of Delta Air Lines and the world's largest operator of CRJ-900 aircraft.The airline operates 130 regional jets on 700 daily flights to over 126 cities in the US, Canada and the Caribbean, according to the company's website.The CRJ-900, a popular regional jet, was developed by Canadian aerospace company Bombardier.It's in the same family of aircraft as the CRJ-700, the type of plane involved in the midair collision near Reagan National Airport on January 29.

# India's Got Latent Controversy: Samay Raina, Ranveer Allahbadia Join BJP?

Opposition in India often claims that people who are guilty in any case, can get a clean chit if they join the ruling Bharatiya Janata Party (BJP). They have also coined the term 'BJP's washing machine', which cleans all stains and allegations.Taking a cue from the same, social media users have now started making fun of India's Got Latent stand-up comedians Samay Raina and Ranveer Allahbadia and advised them to join the BJP. Along with them, Apoorva Mukhiya, Ashish Chanchalani, and Jaspreet Singh have also been named in the FIRs under the charges of using abusive language, promoting obscenity, engaging in sexually explicit and spreading vulgarity.Now, a photo of Samay Raina and Ranveer Allahbadia has gone viral showing both of them wearing BJP's scarf. The photo is badly edited and clears that it is a fake one. However, people in the comment section have gone gaga and are posting hilarious comments.A user said, "This Happens Only In India" (with a laughing emoji). Another user said: Samay Raina and Ranveer Alhabadia washed out their sins even without going to Mahakumbh"Another use took the pun to the next level stating: Samay Raina



and Ranveer Alhabadia's videos were posted by Pakistan.After the controversy, Samay Raina deleted all the episodes of India's Got Latent from his YouTube channel, which had garnered millions of vie ws."Everything that is happening has been too much for me to handle. I have removed all India's Got Latent videos from my channel. My only objective was to make people laugh and have a good time. I will fully cooperate with all agencies to ensure their inquiries are concluded fairly. Thank you," Samay wrote.

# Tesla Starts Hiring In India, Signalling Market Entry After Musk's Meeting With PM Modi

Tesla Inc. has started recruiting in India, indicating its imminent entry into the market following Chief Executive Officer Elon Musk's meeting with Prime Minister Narendra Modi in the United States.The electric vehicle manufacturer advertised 13 job vacancies on its LinkedIn page on Monday, covering both customer-facing and back-end roles.

Tesla Begins Hiring in India

At least five of these positions, including service technician and various advisory roles, are available in both Mumbai and Delhi. The remaining roles, such as customer engagement manager and delivery operations specialist, are designated for Mumbai.Tesla and India have been in discussions for several years, but the company had refrained from entering the South Asian market due to concerns over high import duties. However, India has now reduced the basic customs duty on high-end cars priced above $40,000 from 110% to 70%.Although India's electric vehicle market remains in its early stages compared to China's, it presents an opportunity for Tesla to counter slowing sales, following its first annual decline in EV sales in over a decade. While India's electric car sales reached nearly 100,000 units last year, China recorded 11 million.Tesla's move into India follows PM Modi's meeting with Musk and former US President Donald Trump in Washington last week. Trump later stated that Modi had agreed to begin negotiations to address the US trade deficit and boost military purchases, including discussions on the potential supply of F-35 fighter jets.Although Musk is a key figure in Trump's administration, the president did not clarify whether the tech billionaire met Modi in his capacity as a CEO of private companies or in his role with the DOGE team.Musk's involvement in Trump's government has increasingly blurred the boundaries between his business and political interests.Last month, Italy confirmed discussions with Musk's SpaceX regarding a deal to provide secure telecommunications for the country's government. This development followed a meeting between Italian Prime Minister Giorgia Meloni and then President-elect Trump in Florida.

# Bengaluru Water Crisis

Bengaluru Water Crisis: The Bangalore Water Supply and Sewerage Board (BWSSB) has introduced a ban on using drinking water for activities such as vehicle washing, gardening, and road cleaning. This measure aims to address the city's impending water crisis. Violators of this ban will face a fine of Rs 5,000, with additional penalties for repeated offenses.With summer approaching and groundwater levels dropping, BWSSB Chairman Dr Ram Prasath Manohar announced these restrictions. The order prohibits the use of potable water for non-essential purposes like construction, decorative fountains, and entertainment in malls and cinema halls. A daily fine of Rs 500 will be imposed for continued non-compliance.officials stress that these measures are crucial to combat the city's looming water shortage. Scientists from the Indian Institute of Science (IISc) have warned about a potential crisis due to declining groundwater levels and inadequate rainfall. The guidelines align with the Bangalore Water Supply and Sewerage Act, 1964.Residents are urged to report any violations by contacting the BWSSB call center at 1916. Dr Manohar's official statement encourages public participation in enforcing these rules to ensure effective water conservation across the city.The BWSSB's initiative highlights the urgent need for sustainable water management practices in Bengaluru. As groundwater levels continue to deplete, it is essential for residents to adhere to these restrictions and contribute to preserving this vital resource.By implementing these measures, Bengaluru aims to mitigate the effects of its water scarcity issues. The focus remains on ensuring that drinking water is reserved for essential uses only, thereby safeguarding the city's future water supply.

# India To Cut Import Duties Amid US Tariff Concerns, Says Finance Minister Sitharaman




India's senior officials have stated that they will continue to reduce import duties as the government seeks to navigate US President Donald Trump's plan to impose reciprocal tariffs on trading partners.Following extensive cuts to duties on imports ranging from textiles to motorcycles, India's finance minister announced that the process of tariff reform would persist, reported Bloomberg."We are building an investor-friendly country, and as a result, the announced duty cuts and rationalisations will continue, and we shall keep doing that," said Nirmala Sitharaman at an event in Mumbai on Monday.Economists noted that India's higher tariff rates and a $41 billion trade surplus with the US make the country particularly vulnerable if Trump proceeds with reciprocal tariffs. Analysts from Mitsubishi UFJ Financial Group Inc suggested that US tariffs on India could increase from the current 3 per cent to over 15 per cent "if full reciprocity were enforced in theory."Although it remains unclear how the Trump administration will calculate the tit-for-tat levies, if the US imposes a 20 per cent flat tariff on Indian exports, it could result in a 50 basis points loss to GDP, according to Soumya Kanti Ghosh, Chief Economic Adviser at State Bank of India. A 15 per cent to 20 per cent average increase in tariffs could reduce India's exports to the US by 3-3.5 per cent, he added.Prime Minister Narendra Modi is eager to prevent further economic slowdown, as growth is already at its lowest pace since the pandemic. To avoid a potential trade war with its largest trading partner, New Delhi has rapidly delivered a series of concessions to the White House on issues central to Trump's agenda. Officials have indicated that this process will continue in the coming months.Following the meeting between Trump and Modi in Washington last week, both sides agreed to conclude a trade deal by autumn 2025. The Indian leader also stated that the goal is to double bilateral trade to $500 billion by 2030.India and the US aim to reduce tariffs in the coming months, an Indian official revealed to reporters, requesting anonymity to discuss internal matters. New Delhi will assess the measures the US imposes but will work towards a mutually beneficial trade agreement, the official added.Indian officials have also been working to counter the perception that the country imposes unreasonable tariffs. At the Mumbai event, Finance Secretary Tuhin Kanta Pandey clarified that India applies tariff rates of under 3 per cent on "30 of the most important imports" and that higher duties are only levied on "a very few products," which "will likely be resolved" during negotiations with the US.

# SC Raps Ranveer Allahbadia For His 'Very Dirty' Mindset, Podcaster Gets Temporary Relief From Arrest

The Supreme Court on Tuesday strongly criticised YouTube personality Ranveer Allahbadia for making inappropriate comments on Samay Raina's 'India's Got Latent' show, stating that such behaviour must be condemned.The Court also remarked that the podcaster appeared to have something "very dirty" in his mind which he 'vomited' during the show.



**SC Raps Ranveer Allahbadia**

"Such behaviour has to be condemned. Just because you are popular, you cannot take society for granted. Is there anyone on earth who would like this language? There is something very dirty in his mind which has been vomited. Why should we protect him?" the Court stated, according to Bar and Bench.Ranveer Allahbadia had appealed to the Supreme Court to challenge the FIRs filed against him over his allegedly offensive remarks on the YouTube show. He also sought the merging of all the FIRs.Justice Kant commented that the remarks reflected "the perverted mind.""The words you have chosen, parents will be ashamed, sisters will be ashamed. The entire society will feel ashamed. The perverted mind. The perversion you and your henchmen have exhibited! We have a judicial system, bound by the rule of law. If there are threats (against Allah badia), the law will take its course," he was quoted as saying by *Live Law*.The Supreme Court instru cted Ranveer Allahba dia to submit his passport and not leave the country without prior approval."If any other FIR on the same set of allegations is registered in Jaipur, arrest of the petitioner shall remain stayed. The petitioner shall deposit his passport at the Thane police station. He shall not leave the country without prior permission of this court," Justice Kant added.










# టీమిండియా జెర్సీపై పాకిస్థాన్ పేరు.. కొత్త జెర్సీ చూశారా?




ఛాంపియన్స్ ట్రోఫీ - 2025 కోసం టీమిండియా కొత్త జెర్సీని ఆవిష్కరించింది బీసీసీఐ. కెప్టెన్ రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యా, అర్షదీప్ సింగ్ ఈ కొత్త జెర్సీలు ధరించి కెమెరాలకు పోజులిచ్చారు. అయితే ఈ జెర్సీపై ఆతిథ్య పాకిస్థాన్ పేరును ముద్రించడం.. ప్రస్తుతం భారత క్రికెట్ అభిమానులను ఆశ్చర్యపరిచింది. జెర్సీపై 'ఛాంపియన్స్ ట్రోఫీ 2025, పాకిస్థాన్' అని ముద్రించారు.

**ఐసీసీ జోక్యంతో..**

వాస్తవానికి ఐసీసీ టోర్నీల్లో జెర్సీలు, కిట్లపై ఆతిథ్య దేశం పేరును ముద్రించడం ఆనవాయితీగా వస్తోంది. కానీ ఈ సారి బీసీసీఐ.. తమ జెర్సీపై పాకిస్థాన్ పేరును ముద్రించేందుకు నిరాకరించింది. పాకిస్థాన్‌లో తాము ఆడటం లేదని, అందుకే పాక్ పేరును తమ జెర్సీ, కిట్ లపై ముద్రించాల్సిన అవసరం లేదని వాదించింది. అయితే, ఐసీసీ జోక్యం చేసుకోవడం వల్ల ఈ వివాదం ముగిసింది. అందుకే తాజాగా బీసీసీఐ.. తమ కొత్త ఛాంపియన్స్ ట్రోఫీ జెర్సీలపై పాకిస్థాన్ పేరును ముద్రించి ఆవిష్కరించింది. అలానే ఈ కొత్త జెర్సీతో మన ఆటగాళ్లు ఐసీసీ అవార్డులు అందుకుంటున్న ఫొటోలను తమ అధికార సోషల్ మీడియా అకౌంట్ లో పోస్ట్ చేసింది.

**ప్రదానం చేసిన అవార్డులివే...**

రోహిత్ శర్మ టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకోగా.. జడేజా టెస్ట్ టీం ఆఫ్ ది ఇయర్ పురస్కారాన్ని అందుకున్నాడు. హార్దిక్ పాండ్యా, అర్షదీప్ సింగ్ 'టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ అవార్డులను అందుకున్నారు. అలాగే, మెన్స్ టీ20 ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ పురస్కారాన్ని కూడా అర్షదీప్ అందుకున్నాడు. కాగా, ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా టీమిండియా - పాకిస్థాన్ మ్యాచ్ ఈ నెల 23న జరగనుంది.

# ఫ్యాన్స్ మనసు దోచిన పంత్.. ఇప్పుడు అతడి గాయం తీవ్రత ఎలా ఉందంటే?



ఛాంపియన్స్ ట్రోఫీ కోసం దుబాయ్‌కు చేరుకున్న టీమిండియా ఇప్పటికే ప్రాక్టీస్ మొదలుపెట్టింది. అయితే ఈ ప్రాక్టీస్ సెషన్ లో భాగంగా తొలి రోజు.. హార్దిక్ బాదిన బంతి తగిలి పంత్ మోకాలికి గాయం తగిలిన సంగతి తెలిసిందే. దీంతో అతడి గాయం తీవ్రత ఎలా ఉంది?, ఫిట్ నెస్ పరిస్థితి ఎలా ఉంది? అని అభిమానులు ఆరా తీస్తు న్నారు. ఈ నేపథ్యంలో పంత్ పరిస్థితి ఎలా ఉందో సమాచారం బయ టకు వచ్చింది. ఇదే సమయంలో రెండో రోజు ప్రాక్టీస్ సెషన్ కు వచ్చిన పంత్.. తన చర్యతో అభిమానుల మనసు కూడా దోచుకున్నాడు.

**పంత్ అసౌకర్యంగానే..**

ఆదివారం (ఫిబ్రవరి 16) ప్రాక్టీస్ సెషన్ లో హార్దిక్ పాండ్య బాదిన షాట్ కు.. దగ్గర్లో ఉన్న వికెట్ కీపర్ పంత్ గాయపడ్డాడు. బంతి బలంగా అతడికి మోకాలిని తాకింది. దీంతో అతడు నొప్పితో విలవిలలాడుతూ కింద పడిపోయాడు. రెండేళ్ల కిందట పంత్ రోడ్డు ప్రమాదానికి గురైనపుడు కూడా అదే మోకాలికి తీవ్ర గాయమై శస్త్ర చికిత్స జరిగింది. అయితే ఇప్పుడు తగిలిన గాయం తీవ్రమైంది కాదని, పంత్ కోలుకున్నాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. కానీ సోమవారం నెట్ సెషన్ లో పంత్ అసౌకర్యంగా కనిపించాడు. వికెట్‌కీపింగ్, ఫీల్డింగ్ ప్రాక్టీస్ చేయలేదు. బ్యాటింగ్ కూడా సాధికారికంగా చేయలేకపోయాడు. కాబట్టి అతడు పూర్తిగా కోలుకోవడానికి మరో రెండు మూడు రోజులు సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.

**పంత్ ఆటోగ్రాఫ్.. సెల్ఫీల కోసం ఎగబడ్డ ఫ్యాన్స్..**

రెండో రోజు ప్రాక్టీస్ సెషన్ లో పంత్ కాస్త అసౌకర్యంగా ఉన్నప్పటికీ.. తన కోసం వచ్చిన అభిమానులకు పంత్ ఆటోగ్రాఫ్ ఇచ్చాడు. ఫ్యాన్స్ తో కలిసి సెల్ఫీలు కూడా దిగాడు. గాయం తగిలినప్పటికీ.. అభిమానుల కోసం పంత్‌సమయం కేటాయించడంతో అతడిపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

**దుబాయ్ లో మ్యాచులు..**

ఛాంపియన్స్ ట్రోఫీ బుధవారం (ఫిబ్రవరి 19)న ప్రారంభం కానుంది. టీమిండియా తన తొలి మ్యాచ్‌ను గురువారం (ఫిబ్రవరి 20) బంగ్లాదేశ్‌తో ఆడనుంది. ఈ మెగా టోర్నీని పాకిస్థాన్ ఆతిథ్యమిస్తోంది. కానీ భారత జట్టు తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది.

# ఆ హీరోతో లిప్ కిస్సులో రీతూ వర్మ!



తెలుగు అమ్మాయి రీతు వర్మ గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు ఇప్పటికే తెలుగు, తమిళ్ లో చాలా సినిమాలు చేసింది. ప్రేమ ఇష్క్ కాదల్ తో ఎంట్రీ ఇచ్చిన అమ్మడు చాలా తెలుగు సినిమాలు చేసింది. అటుపై కోలీవుడ్ లోనూ చాలా సినిమాల్లో నటించింది. అయితే వెండి తెరపై ఎప్పుడూ హద్దులు మీరింది లేదు. గ్లామర్ పాత్రలకు దూరంగానే ఉంది. లిప్ కిస్సులు..ఇంటిమేట్ సీన్లు అంటే ఏ సినిమా విషయంలోనూ ఛాన్స్ తీసుకోలేదు.అలాంటి ఆఫర్లు చాలా వచ్చినా? వద్దనుకుని తన పరిధి మేర సినిమాలు చేసుకుంటూ వచ్చింది. ఏనాడు గ్లామర్ గేట్లు ఎత్తింది లేదు. అయితే తాజాగా రీతూ వర్మ కూడా సరిహద్దులు దాటేసిందని ఓ వార్త వెలుగులోకి వస్తోంది. ప్రస్తుతం ఈ బ్యూటీ త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో మజాకాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇందులో హీరోగా సందీప్ కిషన్ నటిస్తున్నాడు. త్రినాధరావు సినిమాలంటే పక్కా కమర్షియల్ చిత్రాలు.అవసరం మేర మసాలా సన్నివేశాలకు ఛాన్స్ తీసుకుంటాడు. ఈ నేపథ్యంలో మజాకాలో రీతూవర్మ హీరో సందీప్ కిషన్ తో ఓ లిప్ కిస్ సన్నివేశంలో నటించిందని ప్రచారం జరుగుతోంది. ఓ సీన్ డిమాండ్ మేరకు నక్కిన తప్పదు నటించాల్సిందేనని పట్టుబట్టడంతో రీతూ వర్మ ఛాన్స్ తీసుకుందని అంటున్నారు. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తేలాలి. రీతూ వర్మకు గ్లామర్ పాత్రల్లో నటించే అవకాశం వచ్చినా? నటించలేదు.ఈ క్రమంలో చాలా అవకాశాలు కోల్పోయింది. అటు కోలీవుడ్ లో కూడా అవకాశాలు తగ్గడానికి ఇదే కారణమని చాలా కాలంగా అక్కడ మీడియాలో కథనాలొస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం రీతూ వర్మ చేతిలో ఉన్నది కూడా మజాకా చిత్రమే. కోలీవుడ్ లో ధృవ నక్షత్రం సినిమా చేసింది గానీ ఆ సినిమా రిలీజ్ కి నోచుకోలేదు. చాలా కాలాంగా వాయిదా పడుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో మాజాకా చిత్రంతో ఎలాగైనా బౌన్స్ బ్యాక్ అవ్వాలని చూస్తుంది. ఈ క్రమంలోనే లిప్ కిస్సు కి ఒకే చెప్పిందనే వార్తలొస్తున్నాయి.

# లిల్లీ నుంచి కీర్తి వరకు.. వావ్ అనిపిస్తున్న అనుపమ



మలయాళ ప్రేమమ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన కేరళ కుట్టి అనుపమ పరమేశ్వరన్ ఇవాళ తన 29వ పుట్టినరోజును జరుపుకుంటుంది. అ..ఆ సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అనుపమ, తక్కువ కాలంలోనే మంచి నటిగా, పక్కింటి అమ్మాయిగా గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్ గా టిల్లూ స్క్వేర్ సినిమాలో లిల్లీ జోసెఫ్ గా నటించి అందరినీ ఆకట్టుకుంది అనుపమ.టిల్లూ స్క్వేర్ లో రెండు విభిన్న షేడ్స్ లో నటించి అనుపమ తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. సినిమా మొదట్లో లిల్లీ జోసెఫ్ పాత్ర పెద్దగా ఆకట్టుకోనప్పటికీ, ఆ తర్వాత లిల్లీ జోసెఫ్ ఐఎస్ఎఫ్ గూఢచారి అని రివీల్ అయ్యాక మాత్రం ఓ రేంజ్ లో క్లిక్ అయింది. ఓ వైపు ప్రేయసిగా, మరోవైపు సీక్రెట్ ఏజెంట్ గా అనుపమ ఆ పాత్రను పండించిన తీరు విమర్శకుల ప్రశంసల్ని కూడా అందుకుంది.ఇదిలా ఉంటే అనుపమ ప్రస్తుతం డ్రాగన్ అనే తమిళ సినిమాలో నటిస్తోంది. ఈ సినిమాలో కూడా అనుపమ చాలా భిన్నమైన పాత్రలో కనిపించనుంది. రాఘవన్ మాజీ ప్రేయసి కీర్తి పాత్రలో అనుపమ డ్రాగన్ సినిమాలో నటించింది. ఇప్పటికే రిలీజైన డ్రాగన్ ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ట్రైలర్ లో అనుపమ చాలా సింపుల్ గా కనిపించింది.కథ మొత్తంలో తన ప్రియుడికి సపోర్ట్ చేసే పాత్రలో అనుపమ డ్రాగన్ సినిమాలో కనిపించనుంది. టిల్లూ స్క్వేర్ లోని లిల్లీ పాత్రకు, డ్రాగన్ లోని కీర్తి పాత్రకు ఏ మాత్రం పొంతన కనిపించదు. ఇంకా చెప్పాలంటే ఆ రెండు పాత్రలు చేసింది ఒకరేనా అనే అనుమానం కలిగించేలా అనుపమ ఆ పాత్రల్లో ఒదిగిపోయింది.ఫిబ్రవరి 21న డ్రాగన్ ప్రేక్షకుల ముందుకు రానుంది. కాలేజ్ స్టూడెంట్ అయిన రాఘవ బ్రేకప్ తర్వాత అనుకోని విధంగా మోసపోతాడు. రాఘవ మోసానికి గురవుతున్నప్పుడు కీర్తి పాత్ర అతని జీవితంలో ఎలాంటి పాత్ర పోషిస్తుందనే దానిపై డ్రాగన్ కథ నడవనుంది. డ్రాగన్ సినిమాతో అనుపమ ఎలాంటి హిట్ అందుకుంటుందో చూడాలి మరి.

# బాలన్ బోల్డ్ అందాలు



భూల్ భూలైయా 3లో నటించిన విద్యాబాలన్ అత్యుత్తమ నట ప్రదర్శనతో హృదయాలను గెలుచుకున్నారు. కెరీర్ లో ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో నటించిన బాలన్, ఈసారి కూడా పెద్ద తెరపై వైవిధ్యమైన పాత్రతో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఇది బాలన్ కి కెరీర్ పరంగా చాలా కీలకమైన సమయం. వరుసగా సినిమాలకు సంతకాలు చేస్తోంది.అదే సమయంలో బాలన్ వరుస ఫోటోషూట్లు వెబ్‌లో దుమారం రేపుతున్నాయి. ఈ బ్యూటీ తదుపరి ఏ సినిమాలో నటిస్తోంది అనేది అటుంచితే, ఇప్పటికి ఘాటైన ఫోటోషూట్లను షేర్ చేస్తూ యూత్‌లో తన బోల్డ్ ఇమేజ్ ని కాపాడుకుంటోంది. తాజాగా విద్యా బాలన్ తన టోన్డ్ బాడీ అందాలను ఆవిష్కరిస్తూ గుబులు రేపుతోంది. ఇన్‌స్టాలో షేర్ చేసిన ఈ ఫోటోషూట్ ఇప్పుడు నెట్‌లో వైరల్‌గా మారుతోంది.కాంజీవరం చీరలో లేదా బ్రీజీ లినెన్ చీరలో కనిపించినా బాలన్ కి అవి వందశాతం యాప్ట్. కానీ అందుకు భిన్నంగా పూర్తి మోడ్రన్ దుస్తుల్లోను బాలన్ అంతే అందంగా కనిపిస్తుంది. ఈ బ్యూటీ మోడ్రన్ అటైర్ కి అంతే బాగా సూటబుల్. విద్యా బాలన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న ఎత్నిక్ ఫ్యాషన్ బ్రాండ్ షోబితం బెంగళూరు స్టోర్ ఇటీవల ప్రారంభమైంది. అక్కడ అభిమానులు చీరలు ధరించి కనిపించారు. బనారసి సిల్క్ చీర ధరించి, తన అమ్మమ్మ తన మొదటి చీరను బహుమతిగా ఇచ్చిన జ్ఞాపకాలను, ముంబైలోని చెంబూర్‌లో పెరిగిన జ్ఞాపకాలను బాలన్ ఈ సందర్భంగా గుర్తుచేసుకుంది.మీ సినిమాల విషయానికి వస్తే, లుక్ పరంగా తీసుకునే జాగ్రత్తలు ఎలా ఉంటాయి? అని తాజా ఇంటర్వ్యూలో ప్రశ్నించగా బాలన్ సమాధానం ఆలోచింపజేసింది. నేను ఒక పాత్రపై పని చేస్తున్నప్పుడు, ఆ పాత్ర ఏమి ధరిస్తుందో నిర్దేశిస్తుంది. నాకు కచ్చితంగా ఒక ధృక్కోణం ఉంటుంది. ప్రతి సినిమాలో నేను వేరే పాత్రను పోషిస్తున్నప్పటికీ, నా వ్యక్తిత్వానికి సరిపోని వస్తువులను నేను ధరించలేను. సాధారణంగా చెప్పాలంటే, నా పాత్రల వార్డ్‌రోబ్‌ను సృష్టించినందుకు నేను ఎటువంటి క్రెడిట్ తీసుకోలేను. ఎందుకంటే పాత్రను అర్థం చేసుకున్న కొంతమంది మంచి కాస్ట్యూమ్ డిజైనర్లతో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించింది! అని బాలన్ తెలిపింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM